# ✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 2 సంచిక : 16 ఎడిటర్ : వై. కనకరాజు 2008 ఏప్రియల్ 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-


✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




# సర్వాధిపతి 1

ప్రియమైన దేవుని వారలారా!

లోకంలో ప్రతి సంస్థకో అధిపతి, ప్రతి పాలనా విభాగానికో అధిపతి, ప్రతివ్యవస్థకో అధిపతి, ఇలా చెప్పుకొంటూ పోతే అధిపతులెందరో కన్పడతారు. అధిపతులకు అధిపతిగా అనగా సర్వాధిపతిగా ఎవరో ఒకర్ని గుర్తిస్తుంటాం. అలా సర్వాధిపతులుగా గుర్తించబడిన వారెందరో వారివారి విభాగాలపై తమ సర్వాధికారాన్ని అనేక సార్లు చూపలేక పోవుటయు చూస్తుంటాం. ఆ విధంగా వారు ఎన్నో సార్లు తమ అధికారాన్ని సక్రమంగా వినియోగించుకోలేక పోవుటను చూస్తుంటాం. అందువల్ల లోకంలో ఎవరైనా సర్వాధిపతి అనగా సమస్తానికి అధిపతి అనిపించుకోవడం బహుకష్ఠతరం. సర్వాధిపతిగా లోకంలో ఎవరైనా గుర్తింపబడినను కొన్నాళ్ళే. తర్వాత దినాల్లో మరొకరు మారుట ప్రతి వ్యవస్థలోను చూనస్తుంటాం. ఆస్తికులైతే దేవుడే సర్వాధిపతియనుటలో ఆనందిస్తారు. ఆస్తికుల్ని సర్వాధిపతి ఎవరు అని పశ్నిస్తే వారు ఠక్కున దేవుడే సర్వాధిపతియని చెప్తారు. అందులో ఎటువంటి సందేహమును లేదు. సమస్త సృష్టిని సృజించి ఒక క్రమపద్ధతిన నాడున్నట్లే నేడును నడుపుతున్న అధిపతి తండ్రియైన దేవుని కుమారునిగా లోకంలో అత్యధికులచే గుర్తింపబడిన యేసుక్రీస్తని బైబిలు చెప్తుంది. బైబిలును చదివి గ్రహిస్తుంటే మానవ మేధస్సుకు అందనివి. అనూహ్యమైనవి ఎన్నో సంగతులను తెలుసుకుంటాం. మానవులెవరైనా అధిపతులుగా అనేక సార్లు విఫలమవుతున్నట్లు మనకు తెలుసు. కాని సృష్టికర్తమైన దేవుడు తన చిత్తప్రకారం సృష్టిని నడుపుటలో ఎన్ని సంవత్సరాలైనను ఎక్కడా తేడా లేకుండా చూస్తూ నడుపుతున్నట్లు తెలుసుకోగలం. ఇది మనకన్నులకు ఆశ్చర్యం. మనం తయారు చేసిన విమానాలైనా, రైళ్ళయినా, వాహనాలైనా రాకపోకల్లో క్రమం ఉండదు. ప్రమాదాలకు నిలయాలుగా మారుతుంటాయి, ఆలస్యం అవుతుంటాయి. తద్వారా అనేకులు ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటాయనేది జగమెరిగిందే. మరి దైవ సృష్టిలో అపారమైన వేగాలతో పరిభ్రమిస్తున్న గ్రహాలైనా, నక్షత్రాలైనా ఎక్కడైనా ఇన్ని కోట్ల సంవత్సరాలలో గుద్దుకున్నట్లు కన్పడుతున్నాయా? లేదు కదా! అలాగే ఉదయాస్తమయాలు గంటల కొద్దీ తేడాతో వస్తున్నాయా? అదీ లేదే!! వాటి వాటి కాలాల్లో అవి వచ్చునట్లు చేయు దేవుడే సర్వాధిపతి అని ప్రకటిస్తే ఎవరికి అభ్యంతరం? ఆలోచించండి! ఆ సర్వాధిపతి ప్రభువైన యేసుక్రీస్తేయని బైబిలు చెప్పి మాటను గూర్చి ఆలోచించి గ్రహించాలి.

✶ **తండ్రిని (దేవుని) ఘనపరచుట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు.**

తండ్రియైన దేవుడు తనకుమారులైన యేసుక్రీస్తుకు సర్వాధికారాన్ని అప్పగించినట్లు లేఖనం చదివాం. దానికి కొనసాగింపే మన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన ఇంకొక లేఖనం చూద్దాం.

✶ **యేసు వారియొద్దకు వచ్చి - పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.**

యేసుక్రీస్తు ఈ మాటపలికి నేటికి సుమారు 1980 సంవత్సరాలు గడిచినట్లు బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. నాటినుండి నేటివరకు మరేనాటికైనా ఆయన తన సర్వాధికారాన్ని కనబర్చుకొంటున్నారనిపిస్తుంది. చరిత్రను రెండుగా క్రీస్తుపూర్వంగాను, క్రీస్తుశకంగాను తన పేరున విభజించుకొని తన సర్వాధికారాన్ని లోకానికి ప్రస్ఫుటంగా కరబర్చుకొన్నారు. ఆ విధంగా సంవత్సరాలలెక్కను అనగా ఒక విధంగా కాలాన్ని విభజించినట్లు గ్రహించొచ్చు. కాలాన్ని తద్వారా చరిత్రను విభజించి పాలిస్తున్న శకపురుషుడు యేసుక్రీస్తు. ఆయన సర్వాధిపతియని అంటే కాదనుటకు కారణమేముంది? తాను చేసిన మానవుల యొద్ద పొందుటకు లేక కోరుటకు దేవునికి ఏదవుసరం అని ఆలోచిస్తే మానవులు చేసుకొన్నవేవైనా మానవులకే అవుసరం. ఆ విధంగానే దేవుడు చేసుకున్నది దేవునికి అవుసరమని భావిస్తే దేవునికి మానవునిలో అవుసరమైంది ఏమిటి?

*(తదుపరి సంచికలో....)*


**క్రైస్తవనాడు పేపరు ఏజెన్సీకొరకు సంప్రదించండి. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఏజెన్సీ ఇవ్వబడుతుంది**

**మీ పరిసర ప్రాంత వార్తలు తెలియజేయ అవకాశమిస్తున్నాం సద్వినియోగం చేసుకోండి**

**మీరే రిపోర్టర్లు!**


**క్రైస్తవనాడుకు ఆంధ్రాఅంతటినుండి చందాలు పంపుతూ ప్రోత్సహిస్తున్నపాఠకులకు కృతజ్ఞతలు**

## 15న వైఎస్ విజయనగరం రాక



*విజయనగరం,న్యూస్: ఈనెల 15న నాల్గవ ప్రజాపథంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి డా॥వై.ఎస్. రాజశేఖరరెడ్డి విజయనగరం రానున్నారు. ముఖ్యమంత్రి పాల్గొననున్న గ్రామాన్ని ఇప్ప టికే ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతు న్నారు. విజయనగరం జిల్లా పార్వతీపురం డివిజన్ పరిధిలోగల తెర్లాం మండలం, లోచర్ల గ్రామాన్ని అధికారులు ఎంపిక చేసారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయ వంతం చేసేందుకు*

2లో...

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే... స్థానిక సంస్థలకు అధికారాలు : చంద్రబాబు



(విశాఖపట్నం: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే స్థానిక సంస్థలకు అధికారాల బదలాయిం పు ఫైలు పైనే తొలి సంతకం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు చెప్పారు. ఎ.పి. ఎంపిటిసిల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగిన ఛలో అసెంబ్లీ ఆందోళనలో చంద్రబాబు పాల్గొ

2లో...



## 2నెలల్లో 'చిరు' 'మెగా' పార్టీ

### దోబూచులాటకు చెక్ పెట్టిన అరవింద్? సమయం 2నెలలు?

### చిరంజీవి ప్రకటనే ఆలస్యం!

- హర్షాతిరేకరాలు వ్యక్తపరుస్తున్న మెగా అభిమానులు
- సస్పెన్సుకు తెర!

అల్లు అరవింద్ ప్రకటన చిరు అభిమానులకు మాత్రమే గాక ఊగిసలాటలో ఉన్న రాజకీయనాయకులకు ఊపిరులిచ్చిందని విశ్లేషకుల అభిప్రాయం. పార్టీల్లో ఇకపై వలసలు ముమ్మరంగా ఉండొచ్చు. చిరు ప్రకటన కూడా వెలువడితే రాజకీయాల్లో వేడి రగులుతుందనే ప్రచారం అప్పుడే ఊపందుకుంది. దాసరికి కేంద్రమంత్రి పదవి పోయింది. ఆయన నిర్ణయాలెలా ఉంటాయోచూడాల్సిందే. సినిమా రంగానికి సంబంధించి లోపాయకారిగానున్న గ్రూపులు బయట పడే అవకాశం ఎక్కువగానే కనబడుతోంది. చిరు రాజకీయ ప్రవేశంపై ప్రజల్లో ఆసక్తి బాగానే కనబడుతోంది. ప్రస్తుతం ఆయన మచ్చలేని నాయకత్వం కలవారని జనాభిప్రాయం.

2లో...


**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**VISAKHAPATNAM**
*Affiliated to Senate of Serampore College (SSC)*

**Offers Theological Education under *Vision Natives* ministry and trains Godly leaders to serve their nationals. Medium of study is English. Courses begin on June, 2008. Dedicated men and women above 18 years and qualified with pass in 10 +2 or its equivalent can apply.**

**COURSES OFFERED**

| | | |
|---|---|---|
| బ్యాచులర్ ఆఫ్ థియాలజీ (బి.టిహెచ్.) Bachelor of Theology (B.TH) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 4 సంవత రాలు 4 Years |
| గ్రాడ్యుయేట్ ఇన్ థియాలజీ (జి.టిహెచ్.) Graduate in Theology (G.TH) | యమ్‌సిటి డిగ్రీ MCT Degree | 4 సంవత రాలు 4 Years |
| సర్టిఫికేట్ ఇన్ థియాలజీ (సి.టిహెచ్.) Certificate in Theology (C.TH) | యమ్‌సిటి డిప్లొమా MCT Diploma | 3 సంవత రాలు 4 Years |
| ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ డివైనిటి (బి.డి.) Integrated Bachelor of Divinity (B.D.) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 5 సంవత రాలు 4 Years |

For Application & Prospectus send Rs. 75/- M.O or Demand Draft to:

The Director, Master's College of Theology, 5 - 7 Kommadi Road, Madhurawada, Visakhapatnam - 530 041, Andhra Pradesh, South India, Phone : 0891-2739803 & 2526342. e - mail: mctvizag@sify.com


**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

## 2నెలల్లో 'చిరు' 'మెగా' పార్టీ

(మొదటి పేజీ తరువాయి...)

అందువల్ల ప్రజల్లో ఆయనపై ఒకింత ఆరాధనాభావం ఉండుటకు అవకాశముంది. 9 నెలల్లో రామారావు చేసిన రికార్డును చిరంజీవి అధిగమించగలరని అభిమానుల నమ్మకం. ముందు ముందు రోజులు ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యపరిచే విధంగా ఉంటాయనే మాట బలంగా విన్పడుతోంది.ర్యాలీలు, రకరకాల కార్యక్రమాలతో ఇప్పటికే బిజీగా ఉన్న అభిమానులు ఇక ముందు చేసే కార్యక్రమాలకు అంతేఉండదని భావించవచ్చు. అభిమానులు ఏమి చేసినా చిరంజీవికి మచ్చరాకుండా చూసుకోవడం ముఖ్యం. ఈ విషయంలో చిరంజీవి చూపిన, చూపిస్తున్న పరిపక్వత ఆయన రాజకీయ చతురతలో ఆరితేరినట్లుగా లోకానికి చూపిస్తుంది. రాజకీయల్లో నెట్టుకురావడంలో చిరంజీవికి ఇంటా బయాటా అన్నివిధాలా అనుకూలురే ఉన్నట్లు విశ్వసనీయసమాచారం. కొందరైతే సినిమా వేరు. రాజకీయం వేరంటారు. సినిమా రంగంలో ఉన్న వారే అన్ని రకాల రాజకీయాలు అవుపోసన పట్ట సమర్దులని ఇంకొందరంటూన్నారు. సినీరంగంలో నిలబడాలంటే ఎంత కష్టమో కనుమరుగైన సినీ నాయకుల చరిత్రను పరిశీరిస్తే తెలుస్తుందని సాధారణంగా సినీజనం అనుకునేమాట. అక్కడన్ని రాజకీయాలు మరి! రాబోవు రోజులు 'రాజకీయ వలసల రోజులని' విశ్లేషకులు అంటున్నమాటలను నిజం చేస్తాయా? దీనికి కాలమే సమాధానం చెబుతుంది.వెయిట్ & సీ....

## 15న వైఎస్ విజయనగరం రాక

(మొదటి పేజీ తరువాయి...)

ఇప్పటికే రెండుసార్లు అధికారులతో కలెక్టరు సమీక్షలు నిర్వహించారు. ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ. శ్రీమతి పి.ఏ.శోభ ఈ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. గ్రామానికి అవసరమైన సిమెంట్ రోడ్లు, కాలువలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న లాలాచెరువు సమీపంలో హెలీప్యాడ్, ప్రజా పథం గ్రామసభ, బహిరంగ సభలను ఒకే ప్రాంతంలో నిర్వహించనున్నారు. మధ్యాహ్న భోజన స్థలాలు కూడా పరిశీలించారు. బహిరంగసభ ఏర్పాట్లను జిల్లా ఇన్‌చార్జి జె.సి.శోభ, ఇన్‌చార్జీ ఆర్డీవో సమజ, డి.సి.సి. అధ్యక్షులు

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే... స్థానిక సంస్థలకు అధికారాలు : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి...)

న్నారు. ఈ సందర్భంగా చంద్ర బాబు మాట్లాడుతూ ఎంపిటిసిల నుంచి కౌన్సిలర్లు, సర్పంచ్‌ల నుంచి మేయర్లు జడ్పిటిసిలకు గౌరవ వేతనాలు పెంపుదల చేస్తామన్నారు. ప్రస్తుతం రూ.750లు గావున్న ఎంపిటిసిల గౌరవ వేత నాన్ని రూ.2500లుగా పెంచను న్నట్లు చంద్రబాబు చెప్పారు.

## NAME OF GOD

| Name of God | Meaning | Reference | Significane |
|---|---|---|---|
| Elohim | God | Genesis 1:1<br>Numbers 23:19;<br>Psalm 19:1 | Refers to God's power and might. He is the only supreme and true God. |
| yahweh | The LORD | Genesis 2:4;<br>Exodus 6:2-3 | the proper name of rhe divine person. |
| El Elyon | God Most High | Genesis 14:17-20;<br>Numbers 24:16;<br>Psalm 7:17;<br>Isaiah 14:13-14 | he is above all gods; nothing in life is more sacred. |

## WHAT THE BIBLE SAYS ABOUT MARRIAGE

| | |
|---|---|
| Genesis 2:18-24 | Marriage is God's idea |
| Genesis 24:58-60 | Commitment is essential tg a successful marriage |
| Genesis29:10-11 | Romance is important |
| jeremiah 7:34 | Marriage holds times of great joy |
| Malachi 2:14-15 | Marriage creates the best environment for raising children |
| Matthew 5:32 | Unfaithfulness breaks the bond of trust, the foundation of all relationships |
| Matthew 19:6 | Marriage is permanent |
| Romans 7:2-3 | Ideally, only death should dissolve marriage |
| Ephesians 5:21-33 | Marriage is based on the principled practice of love, not on feelings |
| Ephesians 5:23-32 | Marriage is a living symbol of Christ and the church |
| Hebrews 13:4 | Marriage os good and honorable |



బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు

ఈ శీర్షికకు సంబంధించిన మెటీరియల్ ఇచ్చి సహకరించిన ప్రభువునందు సహోదరులైన బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు గార్కి వందనములు. -ఎడిటర్

## సాక్షీ... నీ సాక్ష్యాన్ని నిలబెట్టుకో !

"విశ్వాసీ... సాక్షిగా మారు" అను శీర్షిక క్రైస్తవనాడులో చదివారా? సాక్ష్యం చెప్పాలని నిర్ణయించు కున్నారా? చెప్పండి. మీరుచెప్పే సాక్ష్యాన్నిబట్టి పరలోకమందున్న మన తండ్రికి కలిగే ఆనందం ఇంతా అంతా కాదు. ఎందు కంటే సాక్ష్యం చాలామంది హృదయాలను పరివర్తన చెందించివారి ఆత్మలను రక్షిస్తుంది. ఏమని సాక్ష్యం చెబుతున్నారు? సంఘం ఎదురు ధైర్యంగా నిలబడి ప్రభువు మీ హృదయాలలో ప్రేరేపించిన విషయాలన్నింటికీ ప్రతీ దానిని వివరించడం, దర్శనాలు, దేవుడు మీకిచ్చిన వాగ్దానాలు, వినిపింపచేసిన స్వరాలు మీకు ఎదురైన సందర్భాలు వాటిలో దేవుడు నేర్పిన అనుభవాలు అన్నీ సాక్ష్యాలే.

అయితే సాక్ష్యం ఏమని చెప్పావు? ఎలా చెప్పావు? అన్నది ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలి. ఏ స్థితిలో నుంచి ఏ అలవాట్లలో నుంచి దేవుడు నిన్ను బయటకు తీసాడని సాక్ష్యంచెప్పావో మరలా ఆ అలవాట్లవైపు ఆస్థితిలోకి నీవు జారిపోయినట్లయితే నీసాక్ష్యం ఎన్నాళ్ళు నిలబడినట్లు? నిన్ను రక్షించిన దేవునికి మహిమ ఏది? ఆరోజు నీకున్న భారాన్ని అనగా బాధనుబట్టి ఆ బాధనుండి ఆ ఉరి నుండి విముక్తి చెందుట నీలక్ష్యం. కావున అట్టి ఉరినుండి దేవుడు నిన్ను విముక్తి చెందించగానే ఆ ఆనందాన్ని తట్టుకోలేక బయటికి మాటరానంత దుఃఖంతో సాక్ష్యం చెబుతావు. మరలా అదే స్థితిలో నీవుపడితే నీసాక్ష్యం విన్నవారంతా ఏవిధంగా ఆలోచిస్తారో ఆలోచించు. క్రైస్తవులయితే నిన్నుమాత్రమే దూషిస్తారు. అన్యులైతే నీదేవుణ్ణి దూషిస్తారు.

యెహోషువా 'నేను నా యింటి వారును యెహోవానే సేవించెదము' అని సాక్ష్యమిచ్చాడు. ఆ మాటప్రకారమే ఆజన్మాంతము ఉన్నాడు.

దానియేలు సింహాలకు సైతం భయపడక తనసాక్ష్యం దెబ్బతినకుండా చూసుకున్నాడు. దానియేలు సాక్ష్యం శాశ్వతంగా నిలిచి ఉండటంకోసం శిక్షించిన రాజే రాత్రంతయు ఉపవాసముండినట్లు చూస్తాం.

దావీదు కూడా ఊరువదిలి కొండలలో నివసించాల్సి వచ్చినను తన ప్రాణాన్ని కాపాడమని దేవుని ప్రార్థించాడే తప్ప తన సాక్ష్యాన్ని విడిచి పెట్టలేదు.

యోబు చిల్లపెంకులతో చర్మాన్ని గోక్కుని చీముతో రక్తాలతో ఇసుకలో పొర్లాడి దేవుడిని స్తుతించాడేగానీ, తన సాక్ష్యాన్ని విడిచిపెట్టలేదు.

షద్రకు, మేషాకు, అబెద్నగో చిన్నవారైనప్పటికీ వారికున్న విశ్వాసాన్ని వదులుకోకుండా దేవుని ప్రార్థించి అగ్నిబలమును చల్లార్చిరి. ఇలా చెప్పుకుంటూపోతే పౌలు, స్తెఫన్ ఇంకా ఎంతోమంది బైబిల్ ఆ చివరనుండి ఈ చివరవరకూ సాక్ష్యం పాడవకుండా ఉండటంకోసం తిరస్కారములను, కొరడాదెబ్బలను, బంధకములను, ఖైదును అనుభవించినట్లు చూడగలం. **ఖడ్గముతో చంపబడిరి. గొఱ్ఱె చర్మములను, మేక చర్మములను వేసుకుని, దరిద్రులై ఉండి, శ్రమపడి హింసపొందుచు అడవులలోను, కొండలమీదను, గుహాలలోను సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి ( హెబ్రీ 36-38)**

వారితో పోల్చిచూస్తే మనకన్ని కష్టాలురాలేదు గానీ సుళువుగా చిక్కులపెట్టు పాపాలకు ఎంతో విలువగలిగిన దేవుని ఆత్మ, పరిశుద్ధాత్మ అభిషేకం గలిగి ఉన్న నీ శరీరాన్ని అప్పజెప్పి వాటికి బానిసవై దేవునికి విముఖుడవుగా జీవించి సాక్ష్యాన్ని పాడు చేసుకుంటున్నావేమో జాగ్రత్త!

దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువ చేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరుచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతనపరచుట అసాధ్యము. హెబ్రీ 6:5లో ప్రకారము నీవు మరలా మార్పుపొందుట చాలాకష్టము.



సిస్టర్ పద్మావతి (హెచ్.ఎమ్.)

కావున మన సాక్ష్యమును నిలబెట్టుకోవడం ముఖ్యం. ఇది ఏమంత కష్టమైన పనికాదు. "కన్నతల్లి మరిచిన నిన్ను మరవను. చూడుము నిన్ను నా అరచేతిలో చెక్కియున్నాను. ముదిమి వచ్చు వరకు నిన్ను ఎత్తుకొనువాడను నేను'' అనే దేవునిపై నీవు పూర్తిగా ఆధారపడటము మంచిది. మాలిన్యంతో కూడిన ఈ లోకంలో ఎంతమంది మధ్య నీవు సంచరిస్తున్నా "దేవునిబిడ్డను, ఆయన హస్తం నాపైన ఉన్నది, సర్వోన్నతునికి చెడ్డపేరుతెచ్చే ఏ పనినీ నేను చేయను అనగా నా సాక్ష్యాన్ని పాడుచేసుకొను'' అనే తీర్మానం నీవు చేసుకుంటే సరిపోతుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. క్రైస్తవనాడుకు సహకరించాలనుకుంటున్న వారెవరైనా క్రైస్తవనాడుపేరుతో ఉన్న అకౌంటుకు నగదు జమచేయవచ్చు. మీరే ప్రాంతం వారైనా పర్వాలేదు. జమచేసి మాకు తెలిపితే తగు రశీదు పంపుతాం . ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు, అకౌంటు నెం : 631605 008664. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్థారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా
*Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 .*
*Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 3,500/- | 2,000/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 4,500/- | 2,500/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 8,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 9,000/- | 5,000/- |

ఫోన్స్ : 9346960601,9849134647 9393121588, 9866113513

**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

**గమనిక**
✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :16 ఏప్రియల్ 1-15, 2008

## వరాల జల్లులు

అర్ధంతరంగా టి.ఆర్.ఎస్. ఎం.ఎల్.ఏ.ల రాజీనామా వల్ల ఆప్రాంతంలో ఎన్నికల హడావిడి కన్పడుతోంది. అన్ని పార్టీలు పోటీచేస్తామంటున్నాయి. మరి వచ్చేది ఎలక్షన్ల సంవత్సరం. ఇప్పటి నుండే నాయకులు ప్రణాళికలేస్తున్నారు. చిరంజీవి వస్తారో లేదో తెలియదు. మధ్యలో కె.ఎ.పాల్ కాంగ్రెయులకు తలనొప్పులు పుట్టిస్తున్నారు. చంద్రబాబు తెలంగాణా విషయమై తగిన సమయంలో తగు విధంగా స్పందిస్తానని ఊరిస్తున్నారు. కాంగీయుల్లో ఆత్మ స్థైర్యం నింపుటకన్నట్లు డి. శ్రీనివాస్‌ను అధ్యక్షునిగా చేసి సోనియా పట్టంకట్టినట్లన్పిస్తుంది. క్రైస్తవులకు ఇశ్రాయేలు యాత్రకు, సామూహిక వివాహకార్యక్రమాలకు తాయిలాలు ఇప్పటికే వై.యస్. ప్రకటించేసారు. ఇంతకు ముందే కేంద్రం రైతుల రుణాల్ని మాఫీ చేసింది. కాపులను బి.సిలో చేరుస్తారనుటకు అవకాశాలెక్కువే కన్పడుతున్నాయి. చంద్రబాబు ఏం తక్కువ తిన్లా అధికారంలోకి వస్తే అన్ని విధాలా ప్రజల్ని ఆదుకుంటామంటున్నారు. ఎలక్షన్లకు గడువు సంవత్సరమే! రాజకీయులు ప్రజలకిచ్చే వరాలకు లోటేం ఉండదు. అడిగిన వారికి అడిగినంత! దక్కిన కాడికి దక్కినంత అనే చందాన రాబోవు రోజులుంటాయనుట అతిశయోక్తి కాదు. చూడాలి మరి! అడగడమే ఆలశ్యం పొందడమే నన్న విధంగా ఉంటాయి ముందున్న రోజులని రాజకీయులే చర్చించుకొనుట కొసమెరుపు. ఏదేమైనా ప్రజానీకానికి మంచి జరిగితే అంతే చాలు. రాబోవు రోజుల్లోను ప్రభుత్వం మరింత మెరుగ్గా పనిచేయునట్లు క్రైస్తవులంతా ప్రార్థించుటకు అవకాశం ఉంది. ముఖ్యమంత్రి వై.ఎస్. కురిపిస్తున్న వరాల జల్లులు ఇంకెన్నుంటాయోనని ఎదురు చూస్తున్న వారి సంఖ్యే ఎక్కువగా కన్పడుతోంది.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

మీ చందాలు పంపి సహకరించండి

క్రైస్తవనాడుకు చందాలు కట్టినవారు తగురశీదు పొందండి. ఏజంటుని ఐడెంటిటీ కార్డు చూపమనండి. మోసం జరగకుండుటకై వెంటనే ఫోన్ చేసి నమోదు చేసుకోండి .
ఫోన్ చెయాల్సిన నెంబర్లు: 9346960601,9393121588, 9849134647,

క్రైస్తవనాడులో వచ్చు అడ్వర్టైజ్‌మెంట్లకు స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించి తెలుసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది.
ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మేలో విశ్వనాశనం?


29 మార్చి : మే నెల 2008 లో ప్రపంచం అంతమవుతుందని రష్యాలో ఓ వర్గానికి చెందిన 36 మంది వ్యక్తులు భూగృహంలో తమకు తామే బందీలుగా ఉన్నారు. వారిలో కొందరు బయటకొచ్చి అధికారులతో మాట్లాడారు. దీనంతటికి కారణమైనవాడు రష్యాలో పెంజాకొండ ప్రాంతానికి చెందిన ప్యోట్ర్ కుజ్‌నెత్సోవ్. ఇతను 2008 మేలో ప్రపంచం అంతమవుతుందన్న విశ్వాసాన్ని 2007 నవంబర్‌లోనే ప్రకటించారు. వారు స్వచ్ఛందంగా భూగృహంలోకి వెళ్ళారు. తమను తాము రక్షించుకోడానికి. బటకొచ్చిన వారు మరో మూడునెలల్లో తిరిగి భూగృహంలోకి వెళ్తామన్నారని అక్కడి అధికారులబోగట్టా. తన అనుచరులు భూగృహంలోకి స్వచ్ఛందంగా ఉండుటకు వెళ్లగా ఈ విశ్వాసానికి కారణమైన వ్యక్తి మాత్రం తనకు వేరే కార్యక్రమం ఉండటం వల్ల బయటే ఉండిపోయానని చెప్పుట కొసమెరుపు.

# విశాఖ ఎయిర్ పోర్ట్‌లో ఇకపై నైట్ ల్యాండింగ్

30 మార్చి : నేటినుండి విశాఖవాసులకు ఎయిర్‌పోర్ట్ రాత్రి వేళల్లో ప్రయాణ సౌలభ్యాన్ని అందిస్తుంది. విశాఖవాసుల ఎదురు చూపు ఫలించింది. ఎంతో ఆనందాన్నిచ్చింది.

బ్రదర్ బి.జె.వి. ప్రసాద్

# కృతజ్ఞతా కూటమి



ప్రసంగిస్తున్న బ్రదర్ నక్కా కృపారావు

అడ్డురోడ్డు, నర్సీపట్నం, మార్చి 17: నర్సీపట్నం దరి అడ్డురోడ్డు ప్రాంతంలో 17 మార్చి 2008న ఉదయం 9 నుండి న్యూ విశాఖ మండల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు మరియు పరిసర ప్రాంతీయులందరు కూడుకొన్నారు. ఆ కూడికకు కారణం... బ్రదర్ బి.జె.వి. ప్రసాద్ ఇశ్రాయేలు దేశం పర్యటించి ప్రభువు సంచరించిన ప్రాంతాలు దర్శించి వచ్చినందుకు. ఫెలోషిప్‌కు అధ్యక్షులుగా బి.జె.వి. ప్రసాద్ చేసిన, చేస్తున్న సేవలు ఎనలేనివని చెప్తుంటారు. పరిసర ప్రాంత మండలాల్లోనున్న పాస్టర్లను ఏకత్రాటిపై నడుపుతూ వారిని ఎల్లప్పుడు బలపరుస్తుంటారని ఆయనను గూర్చి సాక్ష్యం వినబడుతుంది. ఆయన కుమారులైన డేవిడ్ కిరణ్ కుమార్ కూడా ప్రభువులో బహుబలంగా వాడబడుతున్నారని తెలుస్తోంది. విశాలోనున్న ఒక



హాజరైన విశ్వాసులు

ఫెలోషిప్ వల్ల కొందరు తమను వీడిపోయినా వారంతట వారే ఇప్పుడొస్తున్నారని అక్కడ వినబడుతోంది. బ్రదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఫెలోషిప్ అభివృద్ధి బాటనే నడుస్తోందని చెప్తున్నారు. ఆయన, ఆయనభార్య, కుమార్తెలు కూడా దేవుని సేవలో మంచి సాక్ష్యం కలిగి ఉన్నారనుట ఎంతైనా అభినందించడగినదే. నాటి కూటమికి బ్రదర్ నక్కా కృపారావు వాక్యం చెప్పుటకు ఆహ్వానించబడ్డారు. సమయోచితంగా ఆనాటి వాక్యంలో ఇశ్రాయేలును గూర్చి కృపారావు చెప్పారు. ఇశ్రాయేలు కొరకు ప్రార్థించమని బైబిల్లోనున్న వాక్యాలను గూర్చి విడమర్చి చెప్పారు. ఆయన వాక్యం చెప్తూ కూడిన వారి మధ్యకు వస్తూ అందర్ని పేరుపేరునా ఇశ్రాయేలు కొరకు ప్రార్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఆలాగుననే దేవుని కొరకు ఇచ్చు వారిగా ఉంటున్నారా? లేదా అని ప్రశ్నించి ఆశ్యర్యపరచారు. కూటమి ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. అనంతరం బ్రదర్ బి.జె.వి. ప్రసాద్ ప్రేమవిందు ఏర్పరచారు. విందులోకూడా క్రమశిక్షణ కనబరిచిన కాపర్లు, విశ్వాసులున్న న్యూవిశాఖ మండల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ఎంతైనా అభినందించదగినదే. అనేక ఫెలోషిప్‌లు ఇటువంటి కార్యక్రమాలు సజావుగా చేయలేక చతికిలబడి పోతున్నాయని నాటి కార్యక్రమానికి ఆహ్వానించబడిన వారెందరో చెప్పుకుంటున్నారు. ఇటువంటి క్రమశిక్షణతో ఫెలోషిప్‌ను నడుపుతున్న బ్రదర్ బి.జె.వి. ప్రసాద్ ఎంతైనా అభినందనీయులు. ఆయన ఆధ్వర్యంలో ఫెలోషిప్ ప్రభువును మహిమ పర్చే కార్యక్రమాలెన్నో అందరూ చేయాలని ఆకాంక్షిస్తున్నారు. పరిసరాల్లోనున్న ప్రజల్లో ఎవర్నడిగినా బ్రదర్ బి.జె.వి. ప్రసాద్ అడ్రసును ఆనందంగా చెప్తూంటారు. చూపిస్తారు కూడాను.ఇందును బట్టే ఆయనను గూర్చి ఆయన కుటుంబాన్ని గూర్చి తెలుసుకోవచ్చని పాస్టర్లు అభిప్రాయ పడుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో నడపబడుతున్న చర్చి విశ్వాసులు ఆడా, మగా తేడా లేకుండా నాడు జరిగిన కార్యక్రమంలో పనుల్ని ఏకమనస్సుతో చేసిన విధానం చూపరుల్ని ఆశ్యర్య చకితులను చేస్తుందనుట అతిశయోక్తి కాదు. వారంతా చకచకా పనులు చేస్తుంటే బ్రదర్ బి.జె.వి.ప్రసాద్ నాయకత్వం ఎంత క్రమశిక్షణతో కూడుకొన్నదో తెలుస్తుందని పరిసర ప్రాంతీయులు చర్చించుకొంటున్నారు. అటువంటి నాయకత్వ లక్షణాలున్న వారినెందరినో ప్రభువు తన కార్యాలకోసం లేపాలని ప్రార్థిద్దాం!

2008 సెప్టెంబర్ 11న తమ వివాహ రజతోత్సవ వేడుక జరుపుకోవాలనుకొంటున్నట్లు క్రైస్తవనాడుకు చెప్పారు. ఆదినం మరింత ఘనంగా జరుగులాగున ప్రార్థించాలని తెలియజేసారు. దేవుడు వారికాసమయం దయచేయునట్లు ప్రార్థించాలి.



బ్రదర్ బి.జె.వి. ప్రసాద్



బ్రదర్ డేవిడ్ కిరణ్ కుమార్

# నిన్ను వాడుకొనగలిగిన దేవుడు



బ్రదర్ ఎమ్. సధీర్ కుమార్

దుర్దినకములు రాకముందే- ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే తేజస్సునకును, సూర్యచంద్ర నక్షత్రములకును చీకటికమ్ముకొనకముందే, వాన వెలసిన తరువాత మేఘములు మరల రాకముందే, నీ బాల్యంనందే, నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము - ప్రసంగి 12:12

ప్రియ క్రైస్తవనాడు పాఠకులకు మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామములో శుభములు తెలియజేస్తున్నాను. మీ ముందుకు రావడానికి దేవుడిచ్చిన తన యొక్క కృపను బట్టి ఆయనకు కృతాజ్ఞతాస్తుతులు తెలియజేస్తున్నాను.

అనేక సంవత్సరాల క్రితం అమెరికా సంయుక్త రాష్ట్రాలలో డెమోక్రటిక్ పార్టీ యొక్క నాయకుడు న్యూయర్క్ మహానగర మేయరుగా పదవిలో నున్న వ్యక్తికి న్యూయార్క్ రాష్ట్ర గవర్నర్‌గా డెయెక్రటిక్ పార్టీ తరుపున పోటీ చేయుటకు ఆహ్వానం పంపెను. ఆ వ్యక్తి తాను న్యూయార్క్ పట్టణ మేయర్‌గా ఒక్క సంవత్సరములోనే ఉన్నతమైన వ్యక్తిత్వం గల వానిగా అన్ని రాజకీయ శ్రేణులలో మంచి పేరు సంపాదించుకున్నవాడు. అదియే గాక ప్రజల యొక్క అబిమానమును చురగున్నవాడు. తన యొక్క పలుకుబడి శిఖర స్థాయికి చేరిన సమయమది. దానికి కారణం తనను చంపడానికి ఒక వ్యక్తి చేసిన విఫల ప్రయత్నం. ఆ వ్యక్తి తుపాకీతో న్యూయార్క్ నగర మేయర్ అయిన అతనిపై కాల్పులు జరిపాడు గాని దేవుని కృపను బట్టి అతడు బ్రతికి బయటపడ్డాడు.

తాను గవర్నరుగా పోటి చేయుటకు ఇవ్వబడిన ఆ సువర్ణ అవకాశం త్రోసిపుచ్చాడు. అది తెలిసి తనకు సన్నిహితుడైన ఒక స్నేహితుడు, ఈ విషయం గూర్చి బాగుగా ఆలోచించవలసిందిగా ఉత్తరం వ్రాసాడు. అందులోనున్న కొన్ని సంగతులు ఇలా ఉన్నాయి. "అసలు నీవు దేనిని త్రోసిపుచ్చుచున్నావో నీకు తెలుసా! నీవు పోటీ చేస్తే అత్యధికమైన మెజారిటీతో గెలవడం కాయం, అదియే గాక రాబోవు నేషనల్ కన్వెన్షన్‌లో డెమోక్రటిక్ పార్టీ తరుపున అమెరికా ప్రెసిడెంట్ అయ్యే అవకాశం నీకే అధికంగా ఉంది. జాగ్రత్తగా ఆలోచించు నీవు తిరస్కరిస్తున్నది అమెరికా సంయుక్త రాష్ట్రాల రాష్ట్రపతి పదవిని" అని వ్రాసాడు.

అందుకు అతుడు తన స్తేహితునికి, "నే వెళ్ళిన పరిస్థితులు నీవు ఎరుగవు. మరణ చాయలో నేను అనుభవించిన చేదు అనుభవాల గూర్చి నీవు ఎరుగవు. అవి అనుభవించిన నాకు మాత్రమే తెలుసు. నా జీవితంలో దేవుడు చేసిన గొప్ప కార్యముల కంటే మిగిలినవి ఏవైనా లోకపు దృష్టిలో ఎంత ఘనమైనవైనా మిక్కిలి అల్పమైన వాటిగానే నాకు ఇప్పుడు అగుపడుచున్నవి. దేవుడిచ్చిన ఈ నూతన జీవితాన్ని నేను సరైన రీతిలో అయనకు ఇష్టమైన రీతిలో, ఆయన చిత్తానుసారంగా జీవించడానికి నేను నిశ్చయంచుకున్నాను" అని వ్రాసాడు.

ప్రియ సహోదరుడా, సహోదరీ! చరిత్రలో జరిగిన ఈ సంఘటనలో నున్న ఆ మేయర్ వలే నీవు కూడా నీ జీవితంలో పనికిరాని వాటిని సంపాదించడానికి పాట్లు పడుతూ నీ జీవితాన్ని వ్యర్థపరచుకొంటున్నావేమో గ్రహించవలసిన అవసరత ఉన్నది. ఆ వ్యక్తి వెల్లిన పరిస్థితుల గుండా నీవు ఇంకను ప్రయాణం చేయక మునుపే నీకు ఇంకను సమయం ఉన్నప్పుడే నీవు నడుస్తున్న బాట నిన్ను ఏ వైపు తీసుకుపోతుందో గ్రహిస్తే చాలా మంచిది. బోగభాగ్యాలు? అధికారం? ఇహాలోక సంతోషము? ఇంకా ఎన్నెన్నో.... ఏమిటివి.....? ఎందుకు వీటి కోసం మన శరీరాలను అలసటకు గురి చేస్తున్నాము?మన బలమును వ్యర్థపరుస్తున్నాము? మన అంతరాత్మను కుటిల పరచుకుంటున్నాము? నిజానికి- వాటి కొరకు మనము పాటుపడుతున్నప్పుడు అవి శ్రేష్టమైనవిగాను, ఆశింప దగినవిగాను మనకు అగుపడతాయి. అవన్నీ ఉంటే నిజముగానే ఏ విధమైన బాధ భీతి లేకుండా జీవిస్తామని మనకు అనిపిస్తాయి. కాని జాగ్రత్తగా గ్రహించినట్లయితే ఇవన్నీ మనిషికి తప్పని సరిగా అవసరమైనవేనా అని ఆలోచిస్తే అవును అని రూఢిగా మనము చెప్పలేము.

(ఇంకావుంది)

ఇట్టి ఆధ్యాత్మిక రచనలున్న "రాయబారి" ద్విమాసపత్రికకై సంప్రదించండి:
పాస్టర్ ఎమ్. సుభాకర్ 0891-2513370

బ్రదర్ శ్యామ్ కిషోర్ ముఖ్యప్రసంగీకులుగా

విశాఖలో ఘనంగా జరిగిన?

# క్రీస్తు సువార్త స్వస్థత మహా సభలు


ఏప్రిల్ 1,2,3, విశాఖ : స్నేహ మెమోరియల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సిస్టర్ విజయా చిత్రాంజన్ క్రీస్తు సువార్త స్వస్థత మహాసభలు జరిపారు. గాజువాక పరిసర ప్రాంతాలయందు ఆమెను ఎరుగని వారుండరు. విశాఖలోను ఆమె పేరు ప్రముఖంగానే విన్పడుతుంటుంది. ఈ సభలకు ముఖ్య ప్రసంగీకులుగా బ్రదర్ శ్యామ్ కిషోర్‌ను (జీసస్ ఆఫ్ నజరేత్ మినిస్ట్రీస్ హైద్రాబాద్ ) పిలిచారు. బ్రదర్ శ్యామ్ కిషోర్ వాక్యం చెబుతూ ఇటువంటి బోధ మీరెప్పుడైనా విన్నారా? విన్లేదుకదూ! కొత్తగా అన్పిస్తుందికదా? అని పశ్నిస్తూ విశాఖ విశ్వాసుల్ని, హాజరైన కాపరుల్ని, కొన్ని మినిస్ట్రీల అధిపతుల్ని ఆశ్యర్యపరచారు. ఇంతకంటే గొప్పగా వాక్యాన్ని విభజించి చెప్పేవారు విశాఖలో అత్యధికులున్నారని తెలియనిదెవ్వరికి అని విశాఖవిశ్వాసులు ప్రతిస్పందించి ప్రశ్నిస్తున్నారు. విశాఖలో లేఖనాల్లో దిట్టయైన వారు ప్రతి సంఘాల్లోను కొకొల్లలుగా ఉన్నారన్న సంగతి పాపం హైద్రాబాద్ నుండి వచ్చిన బ్రదర్ శ్యామ్ కిషోర్‌కు తెలియదేమోనని సరిపెట్టుకొన్నారు. ఆయునకు తెలియకపోవచ్చు. ఆయనకు విశాఖపై అంత అవగాహన ఉండకపోవచ్చు. నిర్వాహకులకు తెలుసుకదా, అందువల్ల నిర్వాహకులైనా వాక్యంలో విశాఖవాసులెంత అవగాహన కలిగినవారో ఆయనకు చెప్పిఉండాల్సిందని పలువురు అభిప్రాయపడ్డారు. నాడు సభకు వచ్చిన వారిలో బోధలోను, సేవలోను హేమాహేమీలనదగిన వారు ఉన్నారు. వారిలో బ్రదర్ ఎం.ఎ.పాల్, షాలేము ఇశ్రాయేలు లాంటివారున్నారు. వీరందరు వాక్యంలో ఉద్దండులేయని వారియెదుటనే ఆయన ఆలాగున ప్రశ్నిస్తూ వాక్యాన్ని చెప్పుట ఆశ్చర్యమనిపించిందని అక్కడ కొందరు కాపర్లు తమ అభిప్రాయం వెలిబుచ్చారు.బ్రదర్ శ్యామ్ కిషోర్ వాక్యవివరణలో......

దేవునితో ఆదాము మొదల్లో జీవించినది పరలోక జీవితం. తర్వాత ప్రయాతో జీవించినట్లు వ్రాయబడింది. అదే పాపజీవితమంటే అని వివరించారు. పాపం వల్లే ప్రయాసతో



ప్రసంగిస్తున్న బ్రదర్ శ్యామ్ కిషోర్

జీవించాల్సివస్తుందని చెప్పారు. పరలోక ప్రార్ధనను గూర్చి వివరిస్తూ దేవుని చిత్తం పరలోకమందు ఎలా చెరవేరుతుందో అలాగే భూలోకంలో నెరవేరాలని చెప్పారు. మనం పరలోకంలో ఎలా ఉంటామో అలాగే భూలోకంలోను ఉండాలని చెప్పారు. మన జీవితాలు ఇప్పుడలా ఉంటేనే మనం పాపజీవితంలో లేనట్లని చెప్పారు.పరలోకంలో ఒక



సభలో పాల్గొన్న ప్రజలు

మానవుడు ఎలా జీవిస్తాడో ఇక్కడ అలాగే జీవిస్తాడు. ఏదేను తోటలో ఆదామువలే మనం ఇక్కడ జీవించాలి. ఎటువంటి ప్రయాస, రోగం, కష్ట,నష్టాలు ఉండరాదని చెప్పారు. అలాగు జీవిస్తేనే పరలోకంలో వలే మనమిక్కడ జీవిస్తున్నట్లు లెక్క అని వివరించారు. ఇంకా వివరిస్తూ తండ్రియింట అనేక నివాసాలు న్నాయని ప్రభుచెప్పారంటే అందరికీ ఉన్నాయని గ్రహించండి అని చెప్పారు. బ్రదర్ శ్యామ్‌కిషోర్ వివరణలో ఆలోచింపజేసేవిగా పలికిన మాటలు కొన్ని.... యేసుగొప్పవాడే, వాక్యముగొప్పదే కాని మన జీవితాల్లో వాడితేనే గొప్ప. దేవునికి మహిమకలుగుగాకని నీవు నేనంటేనే మహిమ కలుగుతుందా? లేకపోతే ఆయన మహిమ తగ్గిపోతుందా అని ప్రశ్నించారు. ఆయన్ని మహిమపరచడం వలన నీవు నేను మహిమ పరచబడతావని తెలుసుకోవాలి. అందుకోసమే ఆయన వచ్చాడు. నీవు పరలోకంలో ఉన్నట్లు భూలోకంలో ఉండాలి. అందుకే ఆయన వచ్చాడు. ఇదే శిలువసువార్తంటే అని చెప్పారు. మన విశ్వాసము వలన కొండను పోయి సముద్రంలో పడమంటే పడుతుందని గుర్తుచేసారు. మన జీవితాల్లో కొండల్లాఉన్న అప్పులైనా, రోగాలైనా,కష్టాలైనా మరేమైనా విశ్వాసంతో 'పో' అంటే పోతాయి. మన మాటకు అంతశక్తి ఉందని గుర్తుచేసారు. అంతేగాని వాటిని పొమ్మంటూ చెతుల్తో చప్పట్లు కొడితే పోవని చెప్పారు. 'నోటితో' పోమ్మంటే పోతాయని హితవు చెప్పారు.దేవుడు వచ్చి ఏదీ చెయ్యడు. నీ జీవితాన్ని నీవే ఏదేను తోటలా చేసుకోవాలి. అలా చేసుకోవాలంటే వాక్యం ఎల్లప్పుడు అవసరమన్నారు. యేసు చప్పట్లు కొట్టలేదు. నోరువిప్పిమాట్లాడారు. మీరు కూడా అలాగే మాట్లాడండి. మీ కష్టాలనుండి విడుదల అవ్వండి. మీకున్న అధికారాన్ని అనగా దేవుని వాక్యంతో మాట్లాడేశక్తిని వాడుకోవాలని చెప్పారు. పరలోకంలో ఉన్నట్లు భూలోకంలో జీవించండని చెప్పి ముగించారు. స్వస్థతకొరకు రకరకాల రోగాలపేర్లు చెప్పి వాటితో బాధపడుతున్నవారికోసం ప్రార్ధించారు. ఉదయకాలంలో చివరి రెండురోజుల్లో కాపర్లసదస్సుకు హాజరు తక్కువగా ఉంది.ఈ విషయం సభల నిర్వాహక సంస్థ స్నేహ మెమోరియల్ మినిస్ట్రీస్ అధినేతయైన విజయా చిత్రాంజన్ వేదికపైనే ప్రకటించారు. సిస్టర్ విజయాచిత్రాంజన్ మిక్కిలి అనారోగ్యంతో బాధపడుతున్నను సభలు జరిపించిన విధానం విశాఖక్రైస్తవపెద్దలను ఒకింత ఆలోచించేట్లు చేసిందని సభాప్రాంతమంతా వినిపించింది.

## ప్రభువునందు నిద్రించిరి !

క్రీస్తునందు సహోదరులు ఎం. ఆనందరావు ఇకలేరు, విశాఖలో ప్రముఖులకు సుపరిచితులైన సీనియర్ పాస్టర్ మాదె ఆనందరావు 13-04-08న సాయంత్రం ప్రభువునందు నిద్రించిరి. ఆరిలోవ ప్రాంతంలో కాపర్లకేమి విశ్వాసులకేమి ఆయన చేసిన సేవ మరువరానిదే. ప్రముఖకాపర్లగా ఆరిలోవలో గుర్తించబడుతున్న వారిలో కొందరు ఒకప్పుడు ఆయన పరిచర్య నుండి వచ్చినవారేనని తెలుస్తోంది. ఫెలోషిప్‌లకు ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా చేసిన అనుభవశాలి ఎం.ఆనందరావు. ఆయన లేకపోవడం ఒకింత బాధాకరమే.అయినను ఆయన చూపిన మార్గంలోఆయన కుటుంబ నడవాలని, ప్రభువుసేవ ఆకుటుంబం మరెంతో చేయాలని ఆయన్నెరిగిన వారు ఆశిస్తున్నారు.



పాస్టర్ మాదె ఆనందరావు

చివరి దినల్లో మాతో పరిచయం. అయినా ఎన్నో ఏళ్ళ అనుబంధం. కలయిక రెండు మూడుసార్లే. అయినా మాకుటుంబంతో ఎంతో అనుబంధం. ప్రభువుచిత్తమైతే క్రైస్తవనాడును గూర్చి ఆయన ఆశించిన ఉన్నతికై నేను, నా కుటుంబం మరియు జతపనివారందరు అవిశ్రాంతంగా శ్రమిస్తాం. నా జీవితంలో తక్కువసమయంలో ఎక్కువ అనుబంధం కల్గిన బ్రదర్ ఆనందరావు పంచిన ఆనందాన్ని గుర్తుంచుకుంటాను.

- వై.కె.రాజు (ఎడిటర్ క్రైస్తవనాడు)

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్ధనకు మార్గము



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

ఆయన నిత్యము ప్రార్ధించే వాడు. ఆయన పలుమార్లు ఒంటరి ప్రదేశములో ఒంటరిగా ప్రార్ధించుటకు వెనుకాడలేదు. -"ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్ధన చేయుచుండగా ఆయన శిష్యులాయన యొద్ద ఉండిరి"(లూకా 9:18) ఈ మాటలు చెప్పి, ఎనిమిది దినములైన తరువాత- "ప్రభువైన యేసు తన శిష్యులైన పేతురు, యోహాను యాకోబులను వెంటబెట్టుకొని కొండకు వెళ్ళి ప్రార్ధించెను. ఆయన ప్రార్ధించుచుండగా ఆయన ముఖ రూపము మారెను. ఆయన వస్త్రములు తెల్లనివై ధగధగమెరసెను."-(లూకా 9:28,29) -"అయినను ఆయన ప్రార్ధన చేయుటకు అరణ్యములోనికి వెళ్ళుచుండెను."-(లూకా 5:16) "ఆయన జన సమూహమును పంపి వేయునంతలో దోనె ఎక్కి అద్దరినున్న బెత్సయిదాకు ముందుగా వెళ్ళుడని ఆయన తన శిష్యులను వెంటనే బలవంతము చేసెను. ఆయన వారిని వీడుకొలిపి, ప్రార్ధన చేయుటకు, కొండకు వెళ్ళెను.'' - (మార్కు 6:45,46).- "అంతట ప్రభువైన యేసు శిష్యులతో కూడ గెత్సెమనే అనబడిన చోటికి వచ్చి - నేను అక్కడికి వెళ్ళి ప్రార్ధన చేసి వచ్చువరకు మీరిక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి పేతురును జెబదయి ఇద్దరు కుమారులను వెంటబెట్టుకొని పోయి దు:ఖపడుటకును చింతాక్రాంతుడగుటకును మొదలు పెట్టెను. అప్పుడు ప్రభువైన యేసు- మరణమగునంతగా నా ప్రాణము బహు దు:ఖములో మునిగియున్నది మీరు ఇక్కడ నిలిచి నాతో కూడ మెళకువగా ఉండుడని వారితో చెప్పి కొంత దూరము వెళ్ళి సాగిలపడి నా తండ్రి! సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము అయినను నా ఇష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్ధించెను"-(మత్తయి 26:36-39).

లోతైన ప్రార్ధన, లోతైన ప్రార్ధనా పరునికి దేవునికి సంబంధించిన ఆంశమని యేసు ఎరుగును. ఆ వ్యక్తిని ఎవరు కదిలించలేరు. కనుకనే యేసు ఏకాంత ప్రాంతమునకు తరచుగా వెళ్ళెను. లూకా 11:1 లో శిష్యులు - "అయ్యా మాకు ప్రార్ధన నేర్పుమని అడిగిరి." - ఈ సందర్భము ఆయన శిష్యులతో కలసి ఒక ప్రాంతములో ప్రార్ధించుచున్నప్పుడు జరిగినది. తరచుగా ఆయన కొద్దిమంది శిష్యులతో ప్రత్యేక ప్రార్ధనలో గడిపేవాడు. కాని ఆయన జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైనది ఆయన ఒంటరిగా దేవునితో గడిపినది. ఆయున ఆ క్షణములను ఎంతో ఆనందించి సహజముగానే అలాంటి క్షణములను ప్రేమించి తండ్రితో ఉండుట ఆయనకు ప్రీతి పాత్రము. పరలోకములో ఆయున తండ్రితో ఎలాంటి సహవాసం కలిగియుండెనో ఆ క్షణములను తిరిగి శరీరధారిగా భూమిపై అనుభవించుటకు ఆయన నిరీక్షణతో వీటిని కోరుకొనెను.

ప్రార్ధించే ప్రజలు ఎల్లప్పుడు సహజంగా దేవునితో సహవాసం కలిగి ఉందురు. వీరికి దేవునితో ఉన్న సన్నిహిత సహవాసమును బట్టి సాధారణ సమయములలో సంతృప్తి కలగదు. కనుక ఆయునతో ఏకాంత ము కోరుకొందురు. ప్రపంచము ను వదలి ఆయనతో ఉండుటకు కోరుకొని ఆయన కొరకు ఆరాట పడుచు, ఆక్రోషించుచు ఆయున వారిని నింపువరకు అసంతృప్తితో ఉందురు.

మొదటిగా జీవితంలో అడగటం పుచ్చుకొనడం మాత్రమే కాదు. అది తండ్రితో ఐక్యత, సహవాసము, సంతోషము, హృదయ పూర్వకమైన అనుభవాలుగా ఉండాలి.


రెండవదిగా ప్రభువైన యేసు ప్రార్ధన నడిపింపును కలిగిన వాడు. శిష్యులలో నుండి 12 మంది అపోస్తలులను ఎలా ఎన్నుకోవాలో ఆయనకు తెలుసు. ఆయన ఎవరెవరిని అపోస్తలులుగా నియమిం చాలో, ఎవరు తన హృదయానికి ఇష్టమైనవారో ముందుగా ఎరిగిన వాడు, ఆయన దేవాది దేవుడు. అయినప్పటికి తన్ను తాను పరిశీలించుకోవటానికి తండ్రి సముఖమునకు వెళ్ళి తన శిష్యులను గురించి పేరుపేరున తండ్రి అనుమతి కొరకు రాత్రంతయు ప్రార్ధనలో గడిపెను. తండ్రి అనుమతించెను.

ఆయన వచ్చి నిత్యత్వమునకు అపోస్తలులను నియమించెను.

(ఇంకావుంది)

## పరలోక రాజ్యము - పెండ్లి విందుచేసిన యొకరాజును పోలియున్నది.

మత్త 22: 1 నుండి 14 ప్రభువైన క్రీస్తుయేసువారు చెప్పిన ఉపమానము



బ్రదర్ సామ్యూల్ జాన్

మన ప్రభువైన క్రీస్తుయేసువారి నామములో క్రైస్తవనాడు పాఠకులకు నా ప్రేమ వందనములు. మన ప్రభువారు పరలోకరాజ్యమును గూర్చి ఎన్నో ఉపమానములు చెప్పారు. అందులో ఒకటి పరలోక రాజ్యమును పెండ్లి విందుచేసిన యొకరాజును పోలియున్నదని బోధిం చారు. ఈ ఉపమానమును ధ్యానము చేసికొందము.

పరలోక రాజ్యము తన కుమారునికి పెండ్లి విందుచేసిన యొక రాజును పోలియున్నది. ఆ పెండ్లివిందుకు పిలువబడిన వారిని రప్పించుటకు అతడు తన దాసులను పంపినప్పుడు వారు రానొల్లకపోయిరి. కాగా అతడు ఇదిగో నావిందు సిద్దపర్చియున్నాను. ఎద్దులు, క్రొవ్విన పశువులును వధింపబడినవి, అంతయు సిద్ధముగా వున్నది పెండ్లి విందుకు రండని పిలువడిన వారితో చెప్పు డని తన దాసులను పంపెనుగాని వారు లక్ష్యముచేయుక యొకడు పొలమునకు మరియొకడు వర్తకమునకును వెళ్ళిరి. తక్కినవారు అతని దాసులను పట్టుకొని అవమానపరచి చంపిరి. కాబట్టి రాజు కోపపడి తన దండ్లను పంపి ఆ నరహంతకులను సంహరించివారి పట్టణమును తగులబెట్టించెను.

ప్రభువైన క్రీస్తు యేసు వారు ఆదినాల్లో ఉండే యూదజాతి ప్రవర్తనను తెలియజేసిరి. పరలోక రాజ్యమును పెండ్లివిందుతో పోల్చారు. సాధారణముగా పెండ్లివిందు కు పిలువబడినవారు సంతోషంగా రావటానికి ఎదరుచూస్తారు. ఆవిందు రాజుగారి కుమారుని పెండ్లి విందు అయితే యిక్కడ పిలువబడిన యూదాజాతి పెండ్లివిందుకు రాకపోగా రాజుగారు పంపిన దాసులను అవమానపరచి చంపినట్లు చెప్పిబడింది.

అబ్రహాము సంతానమయిన ఇశ్రాయేలు జనాంగమును దేవుడు ఏర్పాటుచేసికొని వారికి ప్రత్యక్ష్యమయి, ధర్మశాస్త్రము, ప్రత్యక్ష గుడారము, బలులు, అర్పణలు మొదటగువాటి నిబంధనలు అనుగ్రహించి దేవుని రాజ్యావాసులుగా ఉండాలని ఆజ్ఞాపించారు. అయితే వారు దేవుని నిబంధనలను త్రోసివేసి, ప్రవక్తలను చంపి, విగ్రహారాధికులై దేవునిరాజ్య ఏర్పాట్లను తిరస్కరించారు. దేవుని కుమారునిగా వచ్చిన అభిశిక్తుడైన యేసుప్రభువును తిరస్కరించి ఆయన ను కూడా సిలువ వేసి చంపారు. ఆరీతిగా నిజమైన సంతోషమును, సమృద్ధిని యిచ్చే దేవుని ఏర్పాట్లను దేవునిరాజ్యమును తిరస్కరించారు. చరిత్ర మనకు చెబు తుంది వారు ఏలాగు శిక్షించబడి ప్రపంచమంతా చెదరగొట్టబడ్డారో. ఆ విషయాలే ఈ ఉపమానములో చెప్పబడినవి.

ఈ ఉపమానము యింతటితో పూర్తికాలేదు. అప్పుడు రాజుగారు పెండ్లివిందు సిద్ధముగా ఉన్నదిగాని పిలువబడినవారు పాత్రులు కారు. గనుక రాజమార్గములకు పోయి మీకు కనబడువారి నందిరిని పెండ్లి విందుకు పిలువుడని తన దాసులతో చెప్పెను. ఆ దాసులు రాజమార్గములకు పోయి, చెడ్డవారినేమి, మంచివారినేమి తమకు కనబడిన వారినందరిని పోగుచేసిరి గనుక విందుకు వచ్చినవారితో ఆ పెండ్లిశాల నిండెను.రాజు కూర్చున్న వారిని చూడలోపలికి వచ్చి అక్కడ పెండ్లి వస్త్రము ధరించుకొనని యొకనిచూచి స్నేహితుడా పెండ్లి వస్త్రము లేక యిక్కడికేలాగు వచ్చితివని అడుగగా వాడు మౌనిమై యుండెను. అంతట రాజువాని కాళ్ళుచేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి అక్కడ ఏడ్చును పండ్లుకొరుకుటను ఉండునని పరిచారకులతో చెప్పెను. కాగా పిలువబడినవారు అనేకులు ఏర్పరచబడినవారు కొందరె అని ప్రభువు సెలవిచ్చారు.

రాజుగారు తన కుమారుని పెండ్లివిందును సిద్ధపరచినట్లుగా దేవుడు క్రీస్తుయేసు పరలోకరాజ్యపు ఏర్పాట్లు అన్ని పూర్తిచేయబడినవి. పరిశుద్ధ గ్రంథమైన బైబిలులో చెప్పబడినట్లుగా మనష్యులనందరిని దేవుడు తన **రాజ్యమునకు రమ్మని ఆహ్వానించుచున్నట్లు మనకు తెలుసు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెనుకాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచువాడు - నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3:16.** (ఇంకావుంది)

# దేవుని చిత్తముతో చేయుసేవ! - డా॥ అరుణ్ కుమార్ కె. మహంతి.



ప్రభువునందు అత్యంత ప్రియమైన పాఠకులకు యేసుక్రీస్తు నామమున శుభములు. యెషయా 6:1-8 వచనములను చదివినచో.... దేవుడు యెషయాకు దర్శనం ద్వారా తనకు తాను ప్రత్యక్షపరచుకొని యెషయా జీవితమును బయలుపరచి ఆయనను దేవుని సేవకు ఏవిధంగా పిలుచుకొన్నాడో మనము చూస్తాము. ఈ పాఠ్యభాగం నుండి కొన్ని లోతైన మర్మాలు వాక్యపు వెలుగులో చూద్దాము.

1దేవుని మీద ఆధారపడుట : యెషయా పైకి చూచినపుడు ఆయన దేవుని మహిమను చూచునట్లుగా మనము ఇక్కడ చూస్తున్నాము. చాలా సార్లు మనము కూడా దేవుని మహిమను చూడాలని ఆశపడుతూ ఉంటాము. కానీ మనము దేవునిని చూడలేకపోతున్నాం. ఆయన వాక్యాన్ని మనం వినలేకపోతున్నాం. ఎందుకు? అయితే ఈ ప్రశ్నకు జవాబు యెషయా జీవితంలో మనకు కనజడుతుంది. ఎప్పుడైతే యెషయా దేవునిపై ఆధారపడినాడో పరలోకము తెలువడినది. ఆయన కళ్ళు తెరువబడినాయి. అందువలన ఆయన దేవుని చూడగలుగుచున్నాడు. మన అవసరతల కొరకు మనం మనుష్యులవైపు చూచినంత కాలం దేవుడు తన మహిమను మనకు బయలుపరచుకొనలేడు. అయితే నీవు దేవునిని హృదయపూర్వకంగా వెదకి ఆయన దగ్గరికి వచ్చినపుడు నీ అవసరతలు తీర్చడానికి ఆయన నీకు ప్రత్యక్షమౌతాడు.కావున, యెషయా జీవిత ఆధారముగా మనం నేర్చుకొన్న మొదటిది ఏమిటంటే మనం మనుష్యుల మీద ఆధారపడకూడదు. దేవుని మీద ఆధారపడాలి. అలా చేసినప్పుడు మనం దేవుని మహిమను చూడగల్గుతాం. యెషయా 26:3లో ఎవని మనస్సు నీ మీద అనుకొనునో వానిని, నీవు పూర్ణశాంతిగలవానిగా చేయుదువు అని ఉన్నది. ఇందును బట్టి మనకు పూర్ణశాంతి ఉండాలి అంటే తప్పక దేవునిపై ఆధారపడవలెను అని గుర్తించవలెను.

2.దేవుని యొక్కసన్నిధి ప్రతిచోట ఉన్నది: ఈ అధ్యాయంలో రెండవదిగా మనం చూసినట్లయితే దేవుని యొక్క మహిమను గూర్చి 3 విషయములు వ్రాయబడియున్నాయి. మొదటిది చౌక్కాయి అంచులు దేవుని ఆలయంలో నిండి ఉన్నాయని వ్రాయబడ యున్నది. రెండవది సెరాపులు సర్వలోకం దేవుని మహిమతో నిండి ఉన్నాయి అని పాడుచూ ఉన్నాయి. మూడవదిగా వారి కంఠస్వరము వలన గడప కమ్ముల పునాదులు కదులుచూ మందిరం ధూమము చేతనిండియున్నది. సృష్టి అంతట కూడ దేవుని మహిమ ఆవరించియున్నదని మనం చెప్పగలం (కీర్తనలు 139:7-10)నీ చుట్టూ ఉన్న ప్రజలు నిన్ను చూడలేకపోవచ్చుగానీ నిన్ను మాత్రం దేవుడు చూస్తూఉన్నాడు. మనం దేవుని యొక్క సన్నిధిని అనుభవించవలసిన వారము. మనం దేవుని యొక్క సన్నిధిని చూడగలము. హెబ్రీ 4:13లో మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది. "కాబట్టి మనం ఏమి చేస్తున్నామో చాలా జాగ్రత్తగా గమనించాలి. దేవుడు నా ప్రక్కన ఉండాలి అన్న ఆలోచన మనకుండాలి. దేవుడు తన దూతల ద్వారా ఎప్పుడు మనలను కాపాడుచూ ఉన్నాడు.

3.దేవుడు మార్గమును ఏర్పర్చును : పాపులను రక్షించడానికి దేవుడు ఒక మార్గమును ఏర్పాటు చేసెను. యెషయా 6:6,7. "అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠం మీద నుండి కారుతో తీసిన నిప్పును చేతపట్టుకొని నా యొద్దకు ఎగిరి వచ్చి నానోటికి దానిని తగిలించి ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపంనకు ప్రాయశ్చిత్తమాయెను. నీ దోషము తొలిగి పోయెను అనెను". మనము దేవుని దగ్గరకు వచ్చి పాపాలు ఒప్పుకొన్నట్లయితే ఆ పాపాలు ఎలా క్షమించబడతాయో ఆ మార్గాన్ని దేవుడు మనకు తెలియజేస్తాడు. ఆ మార్గం యేసుక్రీస్తు ప్రభువే. ఆయన రక్తం ద్వారా,మన పాపములన్నియు కడగబడినాయి. ఈ రోజు నీవు దేవుని దగ్గరకు రావాలని ఆయన స్వరము నీకు వినబడుతూ ఉంది 1యోహాను 1:7.మనము పరిశుద్ధముగా జీవించినపుడు ఆయన తన పరిచర్యకు మనలను పిలుస్తాడు. తన మహిమకొరకు పరిశుద్ధాత్మ శక్తితో వాడుకుంటాడు. యెషయా కూడా పరిశుద్ధుడిగా తీర్చబడిన తరువాత దేవుడు ఆయనకు ఒక పనిని అప్పగించాడు. ఈ రోజు నాయొక్క ప్రార్ధన ఏమిటంటే మనలో ప్రతి ఒక్కరం కూడా దేవుని చేత పిలువబడాలని మనకు దేవుని యొక్క పని అప్పగించబడాలి. ఇది మనం ప్రభువుకు ప్రతిష్టించుకొన్నప్పుడే అప్పుడు మాత్రమే సాధ్యం!

4.దేవుని చిత్తముతో చేయుసేవ : యెషయా 6:9 లో ఆయన -నీవు పోయి ఈ జనులతో ఇట్లనుము" అని దేవుడు యెషయాకు ఒక సందేశము ఇస్తున్నాడు. దేవుని చిత్తముతో చేయు సేవ అనగా దేవుడు ఇచ్చు సందేశము అన్ని సమయములలో కలిగి చేయుసేవ అని గుర్తించవలెను. మన దగ్గర దేవుడు ఇచ్చు సందేశము లేకుండా మనమాటలతో ప్రజలను దేవుని వైపు త్రిప్పలేము. యోహాను 12:49 లో ..... నేను ఏమనవలెనో ఏమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ ఇచ్చియున్నాడు. గమనించినారా! యేసు ఏమి చెప్పవలెనో అన్ని విషయములు కూడా తండ్రి ఆజ్ఞ ఇచ్చినాడు.ప్రియులారా! దేవునిపై ఆధారపడుచూ ఆయన ఉద్దేశ ప్రకారము సేవను ముందుకు సాగించుకొనవలెను. యెహెజ్కేలు 2:1 లో నరపుత్రుడా నీవు చక్కగా నిలువబడుము. నేను నీతో మాటలాడవలెను అని ఉన్నది. అందుకే యొదట మనము సిద్దముగా ఉన్నచో ఆయన యొక్క సందేశమును తీసికొని అనేకులను ఆయన వైపునకు త్రిప్పగలము. దేవుడు మనకు అటువంటి కృపను దయచేయును గాక!

ఇట్టి ఆధ్యాత్మిక రచనలున్న "ప్రసంగ సహకారి" మాసపత్రికకై సంప్రదించండి:
0891-2550731

# అగాపె మినిస్ట్రీస్
# అపొ॥ అద్దంకి రంజిత్ ఓఫీర్
# గెట్ టుగెదర్



***నర్సీపట్నం మార్చి 17 :*** నర్సీపట్నం బెరెకా చర్చిలో మార్చి 17న గెట్‌టుగెదర్ జరిగింది. నర్సీపట్నం ఏరియా సంఘ కాపరుల సదస్సులో అపొ॥ అద్దంకి రంజిత్ ఓఫీర్ ప్రసంగించారు. ఎప్రిల్ నెలలో జరుగబోవు మీటింగులకొరకు ఆయత్తపరచుటకు ఈ కూడిక ఏర్పాటు చేసారని అగాపే మినిస్ట్రీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటరు వేల్పుల సత్యనారాయణ చెప్పారు. పాస్టరు కాశిబాలయ్య, దాసుబాబు, రగూయేలు తరితర అగాపేకు చెందిన కాపర్లు పాల్గొన్నారు. పాడేరు మరియు ఉభయ గోదావరి జిల్లాల అగాపే నాయకులైన పాస్టరు కాశిబాలయ్య కాకినాడలో మీటింగులు ఘనంగా నిర్వహించిన సంగతి క్రైస్తవనాడు పాఠకులకు విదితమే. వెంటవెంటనే మీటింగులు ఏర్పాటు చేస్తున్న అగాపే మినిస్ట్రీ వారిని అభినందించవలసిందే. అపొ॥అద్దంకి రంజిత్ ఓఫీర్ తన ప్రసంగంలో ప్రేమను గూర్చి విశదీకరించారు. దేవుడు మనల్ని పిలిచిన పిలుపుకు తగినట్లుగా మనం జీవించాల న్నారు. ఆ పిలుపు సాధారణమైనది కాదన్నారు. ఉన్నతమైన పిలుపని చెప్పారు. తద్వారా మనం క్రీస్తుకు రాయబారులమైనామని చెప్పారు. ఈ లోకంలో మనకు విద్య ఉన్నను లేకున్నను మనం మహోన్నతుని విద్య నెరిగినవారమన్నారు. మనం స్వతంత్రుమైనను అన్నియు చేయరాదని చెప్పారు. మన ప్రవర్తనెలాగుంటే మంచిదో వివరించారు. ప్రేమతో ఒకనిని ఒకడు సహించా లన్నారు. దేవుడు ప్రేమయైయున్నాడు. కాబట్టి మనం కూడా ప్రేమతో నింపబడా లన్నారు. ప్రేమలేనివాడు దేవునిని ఎరుగనివాడేనని గుర్తుచేసారు. వాక్యాన్ని బట్టీపట్టి వల్లించినంత మాత్రాన మనం సమాజాన్ని ప్రభావితం చెయ్యలేమని చెప్పారు. సహదాసులతో ప్రేమ పూర్వక సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రేమ లేని వాడు కాపరిగా పనికిరాడని చెప్పారు. కూటమి ప్రేమతో కూడిన సందేశముతో నిండుకొని జరిగింది. అధ్యక్షులు గా స్థానిక కాపరి జి. సుందరరావు వ్యవహరిం చారు. అనకాపల్లి వాస్తవ్యులైన బ్రదర్ సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి నర్సీపట్నం ప్రాంత కాపర్లకు నూతన వస్త్రములను బహూ కరించారు. నర్సీపట్నం పరిసర ప్రాంత కాపర్ల ఫెలోషిప్ అధ్యక్షులైన జి.సుందరరావు కాపర్తకు వస్త్రాలను ఇచ్చిన బ్రదర్ సుబ్బారెడ్డిని గూర్చి మాట్లాడుతూ వారు అందించిన సహకారాన్ని గూర్చి బహుఘనంగా చెప్పారు. సుబ్బారెడ్డి క్రీస్తు మనసుతో సేవకులకు సహకరిస్తుంటారని చెప్పారు. పెలోషిప్

# తెలుసుకుందాం!

## సైన్స్

- ❖ ఏదైన వలయంలో విధ్యుత్ ప్రవహిస్తున్నది లేనిదీ తెలుసుకోనే సాధనం"గాల్వనోస్కోప్".
- ❖ అయస్కాంత కంపాసును "ఇత్తడిపెట్టెలో" అమరుస్తారు.
- ❖ సెకనులో వందోవంతుకాలాన్ని జిఫీ అంటారు.
- ❖ డా.ఎన్.కె. గంగూలి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐ.సిఎం.ఆర్) డైరెక్టర్ జనరల్.
- ❖ మికాస్ కలప నుంచి టర్పంటైన్ ఆయిల్‌ను వస్తుంది.
- ❖ కొయ్యను స్వచ్ఛమైన ఆక్సిజన్ సమక్షంలో మండించుట వల్ల కర్ర బొగ్గు (ఉడ్ చార్ కోల్)ను తయారు చేయవచ్చు.

## రాజ్యాంగం

- ❖ ఆర్థిక సంఘం తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.
- ❖ ఇండియాలో అమల్లోనున్న కార్యనిర్వహణా విధానం బ్రిటన్ మంత్రి మండలి విధానాన్ని పోలిఉంది.
- ❖ న్యాయసమీక్ష విధానాన్ని అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించారు.
- ❖ మనరాష్ట్రంలో మండల వ్యవస్థను 1986లో ప్రవేశపెట్టారు.
- ❖ ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా 6నెలలు బాధ్యతలు నిర్వహిస్తారు.
- ❖ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివాదాల్ని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.
- ❖ కె.సి.వేర్ భారత రాజ్యాంగాన్ని అర్ధసమాఖ్యగా వర్ణించారు.

## చరిత్ర

- ❖ మద్రాసులో ఇంగ్లీష్ కంపెనీకి అనుమతినిచ్చిన చంద్రగిరి పాలకుడు "దామెర్ల వెంకటాద్రి"
- ❖ "హైదరాబాద్" నగర నిర్మాత "నిజాం-ఉల్-ముల్క్".
- ❖ హైదరాబాద్ రాష్ట్రంలో ఆదాయ పరిపాలన మార్చిన బ్రిటీష్ వ్యక్తి "చార్లెస్ మెట్ కాఫ్"
- ❖ ఫార్‌గటన్ ఎంపైర్ గ్రంథ రచయిత "రాబర్ట్ సీవెల్"
- ❖ విజయనగర సామ్రాజ్యపు రాజకీయ పరిస్థితులను తెలిపే గ్రంథం "వసుచరిత్ర".
- ❖ బీర్బల్ అసలు పేరు "మహేశ్ దాస్"

## జి.కె.

- ❖ ధాయిలాండ్ రాజధాని 'బ్యాంకాక్"
- ❖ గౌతమ బుద్ధిని తండ్రిపేరు "శుద్ధోదనుడు"
- ❖ ఇంగ్లిష్ రైమ్‌లో ఎక్కువగా ఉండే పేరు 'జాక్'
- ❖ రష్యా అంతరిక్షంలోకి పంపిన తొలి ఉపగ్రహం స్పుత్నిక్.
- ❖ యుఎఇ రాజధాని అబుదాబి.
- ❖ ప్రపంచంలోనే అతిపురాతన సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా (ఎ.పి).
- ❖ మానసిక విశ్లేషకుడైన సిగ్మండ్ ఫ్రాయిడ్ ఆస్ట్రియా దేశస్థుడు.
- ❖ రెడ్‌బుక్ సూక్తుల సంకలన రచయిత, ఒకనాటి చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత మావో.

## శుభాకాంక్షలు



మా మిత్రులు సామ్యేల్ రాజు, హెప్సీబా దంపతుల ద్వితీయ పుత్రుడు
**ఎం.జాన్ వెస్లీ కి**
జన్మదిన శుభాకాంక్షలు.
ప్రభువునందు జాన్ వెస్లీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి.
ప్రభువుకోసం తన జీవితంలో అనేక కార్యాలు చేయాలని అభిలషిస్తున్నాం.

ఎం.జాన్ వెస్లీ

- క్రైస్తవనాడు
మేనేజ్‌మెంట్ & స్టాఫ్.

**FREE BIBLE BOOKS**
**WRITE / SMS TODAY**
S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065

✶ కొట్టువారికి నా వీపును అప్పగించితిని



# వాగ్రూపియైన దేవుడు - దృశరూపము

**జి.మోజెస్ చౌదరి.**

దేవుడు సరావతారియై మానవ రక్షణార్థమై ఉద్భవించిన సత్యమును యోహాను 1:1-14 నుండి ధ్యానించుకుందాం. "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద యుండెను, వాక్యము దేవుడైయుండెను ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను, కాగా సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను''.

"నిజమైన వెలుగు ఉండెను. అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది. ఆయన లోకములో ఉండెను. లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెల్సికొనలేదు.'' " ఆ వాక్యము శరీరధారియై కృపాసత్యసంపూర్ణుడు గా మనమధ్య నివసించెను."

'వాక్యము' అను పదము "ఏమిటా వాక్యము''? అను ప్రశ్న మనలో కల్గిస్తుంది. అయితే ఈ లేఖనములో వాక్యము వ్యక్తియైయున్నట్లు గమనించవలె. ఆదినుండి దేవుడు 'వాక్ ' రూపములో నుండెననియు, వాగ్రూపియైన దేవుడే దేవుని యొద్ద నుండెననియు తెలియును. వాక్ అనగా శబ్దము లేదా మాట అని అర్ధము. అనగా ఆదినుండి దేవుడు శబ్దరూపియై యున్నవాడు. లేదా శబ్దపరబ్రహ్మమై యుండెను.దీనికే గ్రీకులు 'లోగోస్' అను పదం వాడిరి. లోగోస్ అనగా ఎలా ఉండునో తెలియనప్పటికిని గ్రీకులు ఆ లోగోస్ సాక్షాత్తుదేవుని మనసు (THE MIND OF GOD) అనియు, సృష్టికి మూలం అనియు నమ్మెడివారు. హెబ్రియులు వాక్కు (మాట) కేవలం శబ్దమేకాక అందు లో మహత్తరమైన శక్తి ఉన్నదనియు నమ్మెవారు. అంచేతనే హెబ్రిభాషలో పదివేల పదములుండగా గ్రీకుభాషలో రెండు లక్షల పదములుండెడివి. ఏలయనగా శక్తికలిగిన మాటను అజాగ్రత్తగా గాక బహు జాగరూకతతోను, పరిమితముగాను హెబ్రియులు వాడెడివారు. దేవుడు తన వాక్ శక్తితోనే ప్రపంచములను నిర్మించెను. సకల జగత్తును నిర్మించి క్రమబద్ధముగా దానిని నిర్వహించుటలో దేవుని వాక్కు లేదా వాగ్రూపియైన దేవుడు కార్య సాధనమై యున్నాడు. ఈ సృష్టిలోనున్న క్రమము మరియు పద్ధతి వెనుక వాగ్రూపియైన దేవుని మహత్మ్యము వున్నది. ఎక్కడ క్రమమున్నదో అక్కడ ఒక మైండ్ వున్నది. సృష్టిలోగల క్రమమును చూచి నచో సృష్టికర్త యొక్క మైండ్ ఎంత గొప్ప దో గోచరమగును. సృష్టి చక్రములోని నవగ్రహములు, సముద్ర తరంగములు, విత్తనము - మొలక - వంటవచ్చువిధం, వేసవి-వర్ష-శీతాకాలములు, పగలు-రాత్రులు మున్నగునవన్నీ వాటివాటి క్రమముచొప్పున పనిచేయుటకు, వాగ్రూపియైన దేవుడే కారకుడై యున్నాడు. ఈ సృష్టిని ఏ నరుడు చేయలేడు, ఈ సృష్టియంతయు దాని కర్తయైన దేవుని సృజనాత్మకతకు నిదర్శనమైయుంది. అంబరవీధిలోని నక్షత్రముల గమనాగమనములను కనిపెట్టి, ముందుగానే మనకు చెప్పగలిగిన నక్షత్ర శాస్త్రజ్ఞులు, వాటి క్రమమును పనిచేయు విధమునుబట్టి చూడగా వాగ్రూపియైన దేవుని సృజనాత్మకత స్పష్టముగా అగపడుచున్నది. నరమాత్రులమైన మనము ఆలోచాశక్తి, జ్ఞానము, వివేకము, మంచి చెడుల మధ్యగల తారతమ్యమును గుర్తించుట మున్నగునవి వాగ్రూపియైన దేవుడు నిజమైన వెలుగు రూపములో ప్రతి మనస్సాక్షిని వెలిగించుటవలనే సాధ్యమగుచున్నవి (యోహాను 1:9) మనం తప్పుచేసినపుడు తప్పుచేశామన్న భావన కలుగుటకు కారణమేమి? మన ఇష్టంచొప్పున చేసిన మనులవిషయంలో కూడా సమాధానము లేకుండా వున్న సందర్భాలెన్నో! వీటన్నిటికి మన మనస్సాక్షిని వెలిగిస్తూ, మనల్ని ప్రభావితుల్ని చేస్తున్న నిజవెలుగైయున్న వాగ్రూపియైన దేవుడే కారకుడు.ఇంత గొప్ప వాగ్రూపియైన దేవుడు ఆదినుండి అదృశ్యుడుగానుండి 2000 సంవత్సరముల క్రితం క్రిస్మస్ రోజున శరీరధారియై దృశ్యరూపములో అవతరించాడు. యేసుక్రీస్తు అను నామధేయుడై కన్యమరియ గర్భవాసాన పరిశుద్ధుడుగా ఉద్భవించాడు. దైవత్వంగల దేవుని కుమారుడుగాను, మానవత్వం గల మనుష్యకుమారుడుగాను ఉదయించాడు. దైవత్వపు గుణలక్షణాలు మూర్తీభవించిన దేవుడుగాను మరియు మానవత్వపు ఉత్తమోత్తమ గుణలక్షణాలు మూర్తీభవించిన మహా మనిషిగాను సామాన్యుల మధ్యనేమి, సామంతుల మధ్యనేమి సంచరించాడు. నాటినుండి నేటివరకు ఆయనను విశ్వసించినవారు యేసుక్రీస్తులో సత్యదేవుని మరియు ఆ దేవుడే మనిషిగా జీవిస్తే ఎట్లుండునో ఆ గొప్పరూపాన్ని దృశ్యరూపములో మరియు అనుభవములో చూస్తున్నారు.సృష్టి, అందున్న సకల జీవరాశులకు శిల్పకారుడు ఇపుడు యేసుక్రీస్తు నామధేయుడై తానే సృష్టిలో భాగమై యుండుటకు దిగివచ్చాడు. సృష్టిలో శ్రేష్టమైన మనుష్యమాత్రులమైన మనము ఎట్లు జీవించవలెనో తన జీవితం ద్వారా చూపించాడు. యేసుక్రీస్తు ద్వారా అద్వితీయ దేవుని మహిమ మనము చూడగలుగునట్లుగా దిగివచ్చింది. పాత నిబంధన కాలంలో షెకీనా మేఘము రూపంలో దేవుని సన్నిధి, మహిమ దృశ్య రూపంలో ప్రత్యక్ష గుడారంలోని అతి పరిశుద్ధ స్థలంలోనికి దిగివచ్చెడిది (నిర్గమ 16:10,24:16, 40:34, 1రాజులు 8:11, యెషయా6:3, యెహెజ్కేలు1:28). ఆనాడు మేఘము రూపములో అగుపడిన దేవుని మహిమ క్రొత్తనిబంధన కాలంలో శరీరధారిగా దిగివచ్చెను. లోకంలో ఎంత గొప్ప మనుష్యులు పుట్టుకొచ్చినప్పటికీ మానవత్వపు విలువల పరిపూర్ణతను యేసులోనే చూడగలము. దేవుళ్ళు అనబడిన వారెంతమంది ఉన్నప్పటికిని సిసలైన దేవత్వపు సర్వ పరిపూర్ణత క్రీస్తులోనే చూడగలం. దైవ మానవుడైన యేసుక్రీస్తు కృపాసత్య సంపూర్ణుడుగా మనుష్యుల మధ్యకు దిగివచ్చెను. కృప అనగా అనర్హమైన మనకు దేవుడిచ్చు ఉచిత బహుమతి, అయోగ్యులమైన మనకు దేవుడిచ్చు ఉచితమైన ధన్యత, పాపాత్ములమైన మనకు పరిశుద్ధుడైన దేవుడిచ్చిన ఉచిత క్షమాపణ, రక్షణ. దేవుడంతటివాడు భూమ్మీద మనిషిగా పుట్టిడం మంటి మాత్రులమైన మన యోగ్యత కుగుర్తుకాదు గాని, దేవుని కృపకు ప్రతీక. కృప మనుష్యుని నిస్సహాయతను, దేవుని దయాపూరితమైన సహాయమును సూచించునది. చదువరీ, అనంతుడైన దేవుని అపరిమితమైన కృపను మన కృషి, యోగ్యత, సత్క్రియలవల్ల సంపాదించుకొనలేము, గాని ప్రభువైన యేసు నందు నమ్మకము మరియు మన పాపమును ఒప్పుకొనుట ద్వారా పొందు కోగలము.

సత్యము అనగా కొన్ని సూత్రాల సముదాయంగా మనం భావిస్తాము గాని సత్యము మనందరికి అందుబాటులో ఉండులాగున యేసుక్రీస్తు రూపంలో మనమధ్యకు దిగివచ్చెను. నేను మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను (యోహాను 14:6) అనియు, మీరు నామాట యందు నిలచిన వారైతే నిజముగా నాడు శిష్యులుగా ఉండి సత్యము గ్రహించెదరు, అప్పుడు సత్యం మిమ్ము లను స్వతంత్రులునుగా చేయును (యోహాను 8:31,32) అనియు యేసు పలికెను. సత్యము సూత్రాల రూపం లో గాక యేసు క్రీస్తు రూపంలో నమ్మినవారి హృదయాల్లో నివాసం చేయును. సత్యము సూక్తుల రూపం లోగాక వ్యక్తి రూపం లో దిగివచ్చెను. సత్య సూత్రాల సంపూర్ణతయే యేసుక్రీస్తు. పాప బంధకాలనుండి విముక్తిచేసి మనలను సర్వస్వతంత్రులుగా చేయగలిగిన శక్తి, వ్యక్తి యేసుక్రీస్తే. ''మనుష్యుడు చంద్రలోకంలో కాలుమోపుట కంటే దేవుడు మానవ రూపిగా భూలోకంలోకి దిగివచ్చుట మహాద్భుతం'' అని చంద్రుని మీద దిగి "రోవర్'' అను చంద్రలోకపు కారునడిపిన అపోల్లో -15 వ్యోమగామియైన కల్నల్ జేమ్స్ ఇర్విన్ పల్కిరి. సృష్టికర్త సృష్టిలోకి దిగివచ్చుట, జీవమైన దేవుడు మృతతుల్యులైన మనుష్యుల మధ్యకు దిగివచ్చుట, వెలుగైయున్న దేవుడు చీకటిలో ప్రకాశించుట, వాగ్రూపియైన దేవుడు దృశ్యరూపియై దిగివచ్చుట, కృపాసత్య సంపూర్ణుడుగా మనలో నివాసం చేయుట అద్భుతములలోకెల్ల మహాద్భుతమై యున్నది. ఇది మానవ చరిత్ర కనీవినీ యెరుగని మహాద్భుతం!

**ఇట్టి ఆధ్యాత్మిక రచనలున్న 'మరనాత మెసేంజర్" మాసపత్రికకై సంప్రదించండి: గాయత్రి నగర్, విజయవాడ-520 008**

**ప్రార్థనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి**

# ఆరాధన మూర్తి

**-జాషువా గూటం**

అవును, అది మన అందరియెడల నిజమే కావచ్చును. మనము మనకంటే గంభీరుడై, ఉన్నతుడైన వానిని పూజ చేయవలెననెడి కోరికగలవారము. మనమాయన ఆధీనతలో యుండి ఆయన మనలను దీవించవెననియు, మన దినదిన జీవితయాత్రలో ఆయన మనలను కాపాడి నడిపించవలెననియు మన కోరికయై యున్నది. ఆయన మహా శక్తివంతుడు గనుక మనమాయనను ఆరాధించెదము. 'ఆరాధన' అను ఈ అంశమును నేడు మనము విపులముగ పరించెదము. ఆరాధన అనగానేమి? ఎవరిని ఆరాధించవలెను? ఎట్లు ఆరాధించవలెనను అంశములను మనము నేడు గమనించుదము.

దేవునినిగాని లేని ఒక పరిశుద్ధమైన పవిత్రమైన మూర్తిని గాని భక్తి పూర్వకముగా పూజించి గౌరవించుట 'ఆరాధన' యన అనవచ్చును. మానవుడు ఆత్మీయౌన్నత్యమును పొందుట కది ఒక క్రియయై యున్నది. మానవుడు భగవంతునితో లీనమగుటకు 'ఆరాధన' ఒక సాధనమైన యున్నది. దేవుని గ్రంధమైన బైబిలు, ఆరాధనకొక గొప్ప ప్రాముఖ్యత నొసగుచున్నది. ఆరాధన యను పదము బైబిలు నందు ఇంచుమించు 191 మారులు ఉపయోగింపబడెను. అది పాత నిబంధనలో 113 మారులు, క్రొత్త నిబంధనలో 78 మారులును కన్పడును. ఆదినుండియు మానవులు దేవుని నారాధించు స్వభావము కలవారని చరిత్ర మనకు తెలియజేయుచున్నది. మానవునికంటే దేవుడు మిన్నయైన వాడనియు, శక్తిమంతుడుఅనియు వారు గ్రహించి నందున వారాయన నారాధింప మొదలిడిరి. అయితే మానవుడు స్వాభావికముగా ఆరాధించుట ఎట్లో ఎరుగనివాడు. ఆదిలో దేవుడు మానవునితో ప్రత్యక్ష సంబంధమును కలిగియుండిన కాలములో దేవుడు మానవునికి ఆరాధించు విధానమును గరపి యుండెననుట నమ్మతగినది. పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడనియు, పూజింప తగినవాడనియు బైబిలు దేవుని గూర్చి బోధించుచున్నది. "మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి. ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి. ఆయన పరిశుద్ధుడు'' అని దావీదు రాజు పరిశుద్ధాత్మవలన పలికెను.(కీర్తన 99:5)

దేవుడెవరు? ఆయన ఎక్కడనుండి వచ్చెను? మొదలగు ప్రశ్నలను మనము తరచు ఎదుర్కొనుచూ యుంటాము. ఇట్టివాటికి జవాబు చెప్పుట కూడ అంత సులభమయిన పనికాదు. బ్రహ్మాండమైన ఈ విశ్వమంతయును ఎట్లు కలిగెనో అది మానవ ఊహాతీతమైనది. గంభీరమైన విశ్వమంతటికిని కారణమైన ఒక ఆదిశక్తి యుండి తీరవలెను. అయితే ఆ శక్తి ఎవరు? ఏదైన నిర్జీవమైనదాని నుంచి జీవముద్భవించుట అసాధ్యము గనుక ఆ శక్తి సజీవుడైనవాడై యుండవలెను. అందువలననే ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము. దేవుడు ఆదియును అంతమునైయున్నాడని బైబిలు బోధించుచున్నది. ఆయన అనంతము నుంచి అనంతము వరకు ఉన్నట్టివాడు. ఆయన ఎల్లప్పుడూ ఉండువాడు. అట్టి గంభీరమైన వానిని అంగీకరించుచు మానవులు ఆయనను భక్తిపూర్వకముగ గౌరవించుట మొదలిడిరి. ఆదిలో మానవుడు ఒకే దేవుని ఆరాధించెడివాడని చరిత్ర కూడా మనకు బోధించుచున్నది. ఆ తరువాత దినములు గడచినకొలది మానవులు సత్యమార్గమునుండి తొలిగిపోయి వారి ఇచ్చానుసారముగ దేవుండ్లను సృజించి పూజించిరి.

**(ఇంకావుంది)**

# నాకృప నిన్ను విడిచిపోదు

**- యనమల ఐజక్**

ప్రియులారా! ఈ వర్తమానము ద్వారా మన ప్రియ ప్రభువు మనతో మాటలాడుచున్నారు. మనలను ప్రేమించి మన కొరకు తన ప్రాణమిచ్చిన యేసయ్య ద్వారా దేవుని శక్తిని బట్టి అన్నిటిలో గొప్ప విజయము పొందుకొనబోవుచున్నాము. అపవాది యొక్క తంత్రములను తెలిసికొని వాటిని ఎదిరించు శక్తి పరిశుద్ధాత్మ వలన పొందుకొని అద్భుత విజయమును పొందుకొనెదము. ప్రభువు ఏ విధముగా తన వాగ్దానములు ఇచ్చి ఆదరించబోవుచున్నాడో ఈ లేఖనము ద్వారా తెలిసికొందుము గాక!

**పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు. యెషయా 54:10**

ఆహా! దేవుని ప్రేమ ఎంత గొప్పదో చూడండి. ఆయన వాగ్దానములు నమ్మదగినవి. పర్వతములు ఒక దినమున తొలిగిపోతాయి. మెట్టలు తత్తరిల్లును. అయినను తన ప్రజలకు ఆయన ఇచ్చిన వాగ్దానములు నెరవేర్చును. అబ్రహామును తన డెబ్బది ఐదవ యేట సంతానము నీకు ఇచ్చెదను అని వాగ్దానము చేసెను. అయితే తొంబడి తొమ్మిదవ యేట వాగ్దానపుత్రుడు ఇస్సాకును ఇచ్చెను. ఆ మధ్యలో మనుష్యులలో, ఎన్నో మార్పులు వచ్చినవి గాని దేవుని మాట యదార్ధమైనది కావున నెరవేర్చెను. దేవుని బిడ్డా! నీ యెడల కూడా తన చిత్తమును నెరవేర్చుటకు దేవుడు సమర్ధుడు (రోమా 4:21).

ప్రబువు సన్నిధిలో నీవు చేసిన తీర్మానమును మరచిపోయినా ఆయన మరువడు అట్లైనా గత సంవత్సరములో దైవసన్నిధిలో చేసిన తీర్మానములు, ప్రమాణములు, నిబంధనలు ప్రకారము నీవు నడవలేకపోయి యుండవచ్చును. గాని నిన్ను సృష్టించిన వాడు నిన్ను పిలిచి రక్షించిన దేవుడు నీతో ఏమి చెప్పారో అది తప్పకచేయును. యాకోబు దైవసన్నిధిలో ఒక ప్రమాణము చేసెను. తన అన్న తనను చంపునేమో అని బయపడి అరణ్యమార్గములో ప్రయాణము చేసి నిద్రపోవునప్పుడు స్వప్నములో ప్రభువు మాటలాడెను. అప్పుడు యాకోబు దైవ సన్నిదిలో దేవా నీవు నన్ను క్షేమముగా తీసుకొని వచ్చినట్లైయితే నీకు మందిరము కట్టెదను అని మ్రొక్కుకొనెను.( ఆది 28 : 20). దేవుడు యాకోబును ఆశీర్వదించెను. తాను అడుగుపెట్టిన స్థలమును దీవించెను. బార్య బిడ్డలతో ఆస్థిపాస్తులుగలవాడై అభివృద్ది పొందెను. తన సహోదరుడైన ఏశావు ద్వారా యాకోబుకు ఏ హాని చేయకుండా దేవుడు కాపాడెను. అయితే యాకోబు అభివృద్ది పొందిన తరువాత తన కుటుంబ భారమును బట్టి దేవునికి ఇచ్చిన మాటను నెరవేర్చలేకపోయెను. అందు వలన కుటుంబ కలతలు పెచ్చు పెరిగి పోయెను. తన కుమార్తెను ఒక అన్యుడు పెండ్లి చేసుకోవాలని అడుగుట వలన యాకోబు కుమారులైన లేవీయు, షిమ్యోనులు రాత్రి తమ ఖడ్గములను చేతపట్టుకొని ఎవరికి తెలియకుండా ఆ ఊరు మీద పడి ప్రతి పురుషుని చంపిరి. ఆది 34:24,31. ఈ విధముగా యాకోబునకు వారు చాలా వేదన కలుగజేసిరి. సమాధానము లేక, కలవరములతో యాకోబు కృంగి పోతున్న సమయములో యెహోవా యాకోబు ను దర్శించి తాను దేవుని సన్నిధిలో చేసిన నిబంధనకు లేక మ్రొక్కు బడిని జ్ఞాపకము చేసెను. నీవు లేచి బేతేలునకు వెళ్ళి అక్కడ నివసించి నీ సహోదరుడైన ఏశావు ఎదుటి నుండి పారిపోయినప్పుడు నీకు కనబడిన దేవునికి అక్కడ బలిపీఠమును కట్టుమని చెప్పగా, యాకోబు దేవుని మాటకు లోబడి వెళ్ళెను. ఆది 35:1,3. ప్రియులారా! దేవుని క్రమమును, ఆయనకు తన ప్రజల యందు వున్న ప్రణాళికను జాగ్రత్తగా గమనించిన యెడల ఆయన మారనివాడని, తన కృపవారిని విడువదని ఋజువు చేయుచున్నది. యాకోబును దేవుడు హెచ్చించనంత వరకు విడువక కాపాడుచూ వచ్చెను. గాని యాకోబు దేవునితో చేసిన తీర్మానములు, మ్రొక్కుబడులు మరచిపోయి లోకమందు తన ఆస్తిలోను, కుటుంబములతోను ఆనందించు చుండగా శ్రమలు, శోధనలు ఆయన జీవితములో ప్రవేశించి యున్నవి.అబ్రహామును, యాకోబును విడువని దేవుని కృప నిన్ను విడువదు అని జ్ఞాపకముంచుకొనుము.జనముల మీదకి జనము లేచినా, అక్కడక్కడ భూకంపాలు కలిగినా, కరువులు యుద్ధములురేగినా, నీవు కలవర పడకుము. మత్తయి 24:3. ఇవన్నియు జరగవలసియున్నవి గాని అంతము వెంటనే రాదు అని యేసు చెప్పెను. అయినను నిన్ను రక్షించిన యేసు కృప నిన్ను విడిచిపోదు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. అపొస్తులుడైన పౌలు చాలా కష్టపడి క్రీస్తు నిమిత్తము ఎన్నో శ్రమలు పొందెను. చివరికి తన శరీరము చాలా బలహీనముగా వున్నప్పుడు ప్రభువు సన్నిధిలో ప్రార్ధించి, ప్రభువా ఈ ముల్లు నా శరీరమునుండి తొలగించుము అని ప్రార్ధించెను. గాని దేవుడు పౌలును ధైర్యపరచి, పౌలా నీ బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమ గుచున్నది. నా కృప నీకు చాలును అని పౌలుతో చెప్పెను. 2కొరింధీ 12:9 ఏవిధములైన అపాయమునకు భయపడక నిరీక్షణ కలిగి యుందము. అయన కృప మనకు చాలు, ఆయన మనలను విడువడు. కాబట్టి క్రీస్తు ప్రేమలో ఎదుగుచూ ఆయన సన్నిధిలో నిలచి ఆయన కృపలో బలపరచబడి ఆత్మీయ యాత్రలో ముందుకు సాగిపోయెదము. యెహోవా కృప నిన్ను విడిచిపోదు. యెషయా 54:10. ఈ వాగ్ధానము మనందరికి తోడై యుండి కాపాడును గాక!

**ఇట్టి ఆధ్యాత్మిక రచనలున్న "కడబూరధ్వని" మాసపత్రికకై సంప్రదించండి: 0891-2531328**

# "రేడియో మహాసభలు"

నల్గొండ, ఏప్రియల్ 5,6: ట్రాన్స్ వరల్డ్ రేడియో ఆధ్వర్యంలో రేడియో మహాసభలు ఘనంగా జరిగాయి. ముఖ్య ప్రసంగీకులుగా మొదటిరోజు కరుణాకర్, రెండవరోజు భాగ్యానాయక్ (హైద్రాబాద్) విచ్చేసారు. సభలు బంగారిగెడ్డ బాప్టిస్ట్ చర్చిలో జరిగాయి. లోకల్ పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని విజయవంతం చేసారు. లూకా 2:3 ను గూర్చి వివరిస్తూ బుద్దిజ్ఞానములు సర్వమును క్రీస్తులోనే ఉన్నవని చెప్పారు. సభలో మిర్యాలగూడకు చెందిన ప్రముఖ క్రైస్తవనాయకులు పాల్గొన్నారు.ఎం.వి. గమనీయేలు, ఎస్. చంద్రశేఖర్ (సెంటనరీ బాప్టిస్ట్ చర్చి, మిర్యాలగూడ) తదితరులు పాల్గొన్నారు. సభలు ఆశీర్వాదకరంగా జరిగాయని అందరూ దేవుని మహిమపరచారు

*-నల్గొండజిల్లా ప్రతినిధి జి.రాజేష్‌బాబ*

✶ మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను

# మినిస్ట్రీలు

చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-30 - ఎడిటర్

## పరలోకపు పేరడీ కథలు

ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు.వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్ధేశ్యమై ఉన్నది.

✶ మార్గము విడిచినవానికి కఠినశిక్ష కలుగును. గద్దింపును ద్వేషించువారు మరణము నొందుదురు

అది పరలోకం. తండ్రియైన దేవునిచే మనకోసం కలుగజేయ బడింది. దేవుని అభీష్టాన్ని నెరవేర్చుటకు ఆయన చెంతనుండి ఆయన చిత్తానుసారంగా ఒక ఆత్మ శరీరాన్ని ధరించుటకు భూలోకానికి బయలు దేరుతుంది. ఎందుకనగా..... మానవునిగా పుట్టి, దేవుని కుమారునిగా మార్పుచెంది సర్వసృష్టిపై అధికారాన్నికైవసం చేసుకొని, సృష్టిలో ప్రధమునిగా ఉండుటకు. ఆయాత్మ భూమిపై జన్మించుటకు నిర్ధేశించబడిన పట్టణం పేరే... "మహా విశాలపట్నం". (మరికొన్ని పట్నాలను గురించి ముందుముందు తెలుసుకుంటారు.) ఆ మహా విశాలపట్నంలో దైవసేవకుల ముసుగులో గొర్రె చర్మాలను ధరించుకున్న తోడేళ్ళు కొన్ని చేరాయి? వాటి బారిన పడి నశించరాదని ముందుజాగ్రత్తగా ఆ ఆత్మకు తండ్రియైన దేవుడు చెబుతున్నవే పరలోకపు పేరడీ కథలు. దైవసేవాముసుగులో ఉన్న? తోడేళ్ళను గూర్చియు వాటి ధర్మవిరోధ సంబంధమైన క్రియలను గూర్చియు లేఖనాల వెలుగులో వివరించబడతాయి.

చదవండి! చదివించండి!! ఆశ్చర్యచకితులు కండి!!!




శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

## మరనాత వేసవి వేద పాఠశాల

విశాఖపట్నం

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

10 కోట్లమందికి పైగా ఉన్న తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది.

యేసుక్రీస్తు సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్ధాలకు పైగా మరనాత వేద పాఠశాల యౌవ్వనస్థులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

దైవదాసులు గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో వేద పాఠశాల వారి విన్నూత్న శిక్షణా కార్యక్రమం.

**అర్హతలు** :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు మరియు తర్ఫీదు పొందని సంఘ పెద్దలు, సువార్తికులు, సేవకులు మరియు పరిచర్య యందు ఆశక్తిగల వారు

**భోజనము, వసతి : ఉచితం, భోధనా భాష : తెలుగు**

స్త్రీలకు ప్రత్యేక వసతి

ఆరువారములు వేదాంతశిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ మరియు వారికి అవసరమైన సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ప్రత్యేకతలు**

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

శిక్షణ పొందనాసక్తి గలవారు సీట్లు పరిమితం గనుకవెంటనే సంప్రదించగలరు.

ఏప్రియల్ 14 న ప్రారంబించబడి మే 23 న ముగించబడును

సోమవారం నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు తరగతులకు హాజరైన పిమ్మట తమ సేవాక్షేత్రంలకు వెళ్ళవచ్చు



వివరములకు:

రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, డోర్ నెం. 50-1-61/3, ఎ. ఎస్.ఆర్. నగర్,
సీతమ్మధార, విశాఖపట్నం - 530013, సెల్: 9848124651,
ఫోన్: 0891 - 2793296, 2504847



## "అద్భుత మహాసభ"

మిర్యాలగూడ

**స్పీకర్ : షీలాజి (బాంబే)**

స్థలం: రాజీవ్ గాంధీ స్టేడియం తేది: 29-04-2008 సా॥ 6గం॥ నుండి

ఆహ్వానించువారు : మిర్యాలగూడ పాస్టర్స్ ఫెలోషిప్
గౌరవాధక్షులు : రెవ.జె. సామ్యేలు గారు
ప్రెసిడెంట్ : రెవ.వై. నతానియేలు గారు
సెక్రటరీ : రెవ.వై శాంసన్‌గారు
ట్రెజరర్ : రెవ. ఎం.వి.గమనియేలు

అందరూ ఆహ్వానితులే


## బ్రదర్ తాజుద్దీన్ మసీహ



కుటుంబం మొత్తం దేవుని ప్రేమను కనబర్చుట వీరి ప్రత్యేకత. సేవకులకు తనకున్నంతలో సహకరించుట వీరి నైజం.పలి పలి విధాల సహాయసహకారాలు అందిస్తారు. వాక్యపరిచర్యలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రయాణిస్తూనే ఉంటారు. అలుపెరుగని క్రీస్తువాక్య పరిచారకులు. అద్భుత జీవిత సాక్ష్యం కలిగిన క్రీస్తు సేవకులు. వీరిని గూర్చియు 'పుస్తకం' వ్రాసే అవకాశం లభించుట నాకెంతో ఆనందాన్నిచ్చింది. అనేక విషయాలను ఒకే పుస్తకరూపంలో చూసే అవకాశం! ఎందరి జీవితాలనో క్రీస్తుకొరకు ఆయత్తపరచే ఆయన కుటుంబ ప్రేమను అందరికి తేటతెల్లం చేసే అక్షరరూపసాదృశ్యం బ్రదర్ తాజుద్దీన్ మసీహ జీవిత సాక్ష్యం.... రాబోవు క్రైస్తవనాడులలో 'కొంత' విశదీకరిస్తాం. అనేకులు బలపడుటకు... దీనస్థితి నుండి క్రీస్తులో ఉన్నతస్థితికి ఆయన ఎదిగిన వైనం ఎందరికో ఆదర్శం కావాలన్నదే ఆయన నెరిగిన వారు ఆశించేది. మీ క్రైస్తవనాడు తరుపరి సంచికల్లో....

# క్రైస్తవులు ఘనపర్చాల్సింది దేవుడ్నా? దినాల్నా?

ప్రభువునందు ప్రియులకు!

దేవుడు తన గ్రంథమైన బైబిలునందు మనకేమి అవుసరమో అవి మాత్రమే వ్రాయించారు. ఆయన చిత్త ప్రకారం మనం బైబిలును చదివి గ్రహిస్తుంటే సుళువుగా అర్ధమవుతుంది. బైబిలులో ఉన్నవి మాత్రమే మనం తెలుసుకొంటేచాలని గ్రహించాలి. వాటిని ఆచరించుటకు మనం ఇష్టపడితే అందును బట్టి మనకేవి అవసరమో అవన్నియు దేవుడు మనకనుగ్రహించునని నమ్మాలి. బైబిలుకున్న ప్రాశస్త్యం వర్ణింప శక్యముకానిది. ఏ దేశపు రాజ్యాంగమైనా బైబిలుకు అతీతంగా కన్పడదు! బైబిలు చెప్పిన న్యాయం మరేదేశపు న్యాయస్థానాలు చెప్పగలవనుట సందేహమే!! బైబిలులో కన్పడే దేవుని జ్ఞానపు సంగతులు ఈ లోకజ్ఞానులకు ఆశ్చర్యం కల్గిస్తాయనుటలో సందేహంలేదు!!! ఇలా చెప్పుకుంటూ సాగితే బైబిలుయొక్క గొప్పతనానికి అంతే ఉండదని మనకన్పిస్తుంది. సృష్ట్యాదినుండి అంతమువరకు వివరించగల ఒకే ఒక గ్రంథముగాను మరియు దేవుని ప్రణాళికను క్రీస్తునందు తేటతెల్లం చేయుగ్రంథం బైబిలనుటలో మనకెటువంటి ఆక్షేపణ ఉండదు. ఇన్ని విశిష్టతలు గల మనలో కొందరు దుష్టాత్మ ప్రేరేపితులై దేవునికంటే గొప్పవిగా దినములను, లోకాచాలములును భావించుట బాధాకరం. దేవునికంటే ఏవీ గొప్పవి కాదని గుర్తెరగాలి. ఆదియు అంతమును బైబిలేయని అందున్న లేఖనాలేయని తెలుసుకోవాలి. లేఖనాలను సరిగా గ్రహించనివారిని సాతాను వెలుగుదూత వేషములో భ్రమింపజేస్తుంటాడని తెలుసుకొనుట చాలా ముఖ్యము. ఆ భ్రమలో వారు చేస్తున్న క్రియలు వారికి లేఖనానుకూలంగానే కన్పడతాయి. కాని తుదకవి మరణానికి చేరువచేస్తాయి. అందువలన బైబిలును అంత్యంత జాగ్రత్తగా చదివి గ్రహించాలి. యేసుక్రీస్తుని అనుసరిస్తున్న యూదాయే ఉరిపెట్టుకున్నట్లు మనం చదువుతున్నాం. ఆనాడు శిక్ష వెంటనే అమలు జరుపబడింది.క్రీస్తు కృపవలన నేడు అటువంటివారు సరిగ్గా గ్రహించాలని దేవుడు చూసీచూడనట్లు ఉంటున్నాడని భావించాలి. అటువంటి దుష్టాత్మ ప్రేరేపితులకు తన ఆత్మ కల్గిన వారిచే బుద్ధిచెప్పించి మార్చుకొనుట దేవునికి తగును. దుష్టాత్మ ప్రేరేపితులు సంఘములో జొప్పించిన అనేక లేఖన విరుద్ధ పద్దతులు, ఆచారములను ఒక్కొక్కటిగా తెలుసుకొంటూ వాటిలో ఉన్నవారందరు మార్పు చెందాలన్నదే ఈ శీర్షిక ఉద్దేశం. ముందుగా దినములను గూర్చి తెలుసుకుందాం. దేవుని దృష్టిలో అంతా సమానమే. అన్ని దినాలు మంచివే. ఏ అంకెకున్న విలువ ఆ అంకెదే. ఆలాగుననే ఏ దినముకాదినమే మంచిదని గ్రహించాలి. ఏదైనా ఒక అంకెగాని, దినముగాని మంచిదైతే దేవుడు తప్పక వ్రాయించి అవి మంచివని మనకు తెలియజేసి ఉండేవారు. కాబట్టి మనము అన్నిటిని ఘనంగానే ఎంచి ప్రతిసమయంలోను ప్రభువు కార్యాలయందు ఆసక్తి కలిగి చేయాలి. బైబిలును పరిశుద్ధాత్మ సహకారంతో సమారు 42 మందిచే దేవుడు వ్రాయించారు. అందుఒకటి తీసివేయుట గాని కలుపుటగాని చేయరాదన్న ఆజ్ఞను కలిగి ఉన్నాము. ఇది మరిచి కొందరు దుష్టాత్మ ప్రేరణగలవారు బైబిలులో కొన్ని విషయాలు వదిలి వేసారని అవి ఇంకొక పుస్తకములో ఉన్నవని లేక వేరొక గ్రంథంలో ఉన్నవని చెప్తుంటారు. అంటే దేవుడు మనకిచ్చిన బైబిలులో అవి వ్రాయించుట మరచారనే కదా వీళ్ళ ఉద్దేశం. దేవుని గూర్చి అలా పలకాలంటే ఎంతధైర్యముండాలి? అసలలా అనొచ్చా! ఇది చదివిన తుర్వాతైనా మారాలని నా ఉద్దేశ్యమైయున్నది. ఇంకనూ ఆలాగుననే చెబుతుంటే దేవుని ప్రణాళికను తప్పుపట్టినట్లే. మార్టిన్ లూథర్‌ను దేవుడు ప్రత్యేక పరచి బంధింపబడియున్న తన వాక్యాన్ని లోకానికి వెల్లడిచేసిన దేవుని ప్రణాళికను గౌరవించాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా అందరి చెంతనున్న బైబిలు దేవుని ఉద్దేశ్యపూర్వకంగా వచ్చిందన్న మాటను వారు కాదన్నట్లే! బైబిలు మొదట్లో దినములను గూర్చి మంచివన్నట్లు చూస్తాం. ఆరవదినాన మనిషిని చేసినా ఆ దినాన్ని గూర్చి ప్రత్యేకంగా గొప్పదిగా చెప్పబడలేదు. ఆలాగుననే ఎడవదినాన్ని గూర్చి విశ్రాంతిదినమని చెప్పారు. ఆరుదినాలు పని చేసినవారు ఏడవదినాన విశ్రాంతి తీసుకొనుట శరీరానికి మేలుచేస్తుంది. ఆ దినాన్ని గొప్పదిగా తలుస్తామేమోనని క్రీస్తు విశ్రాంతి దినానికి కూడా ప్రభువునై ఉన్నానని చెప్పారు. ఇప్పుడు చెప్పండి దినాలు గొప్పవా? దినాల్ని కలుగజేసిన దేవుడు గొప్పవాడా? దేవుడే అంతటా అన్నిటా గొప్పవాడు. కాదనగలవారెవరూ ఉండరు. దినములైనా, సంవత్సరాలైనా, సంఖ్యలైనా అవన్ని మనకోసమే గాని మనం వాటికోసం కాదని తెల్సుకోవాలి. వీటన్నిటిని గూర్చి బైబిలునందు అనేక చోట్ల ప్రస్తావించబడ్డాయి. వాటిని గొప్పగా ఎంచమనలేదు. మానవుల చరిత్రను గూర్చి తన గ్రంథంలో దేవుడు వ్రాయించినపుడు ఎవరి పుట్టిన రోజునైనా మరణదినాన్నైనా తేదీల ప్రకారం వ్రాయించలేదు. మోషే పుట్టుకనుండి మరణం వరకు వ్రాయించినను ఎక్కడా ఏదో ఒకరోజునైనా, సమయాన్నైనా వ్రాయించలేదు. ఆలాగుననే మోషేకు ప్రత్యక్షతను కనబర్చునపుడును వాటిని గూర్చి వ్రాయబడలేదని గమనించాలి. సొలోమోను మందిరము కట్టునపుడు జరిగినది మనకు దేవుడు స్పష్టంగా తన గ్రంధంద్వారా తెలియజేసాడు. 7సంత్సరాలు 1,80,300 మందిచే కట్టబడిన ఆ మందిరం నిలబడిందా అంటే లేదని మనకు తెలుసు. దానికంటే శరీరమనే మందిరం గొప్పదని అందులో దేవుని నివాసం ఉంటుందని ప్రభువుచెప్పారు. ఆ విధంగానే సంఘము క్రీస్తు శరీరమని క్రీస్తే సంఘానికి శిరస్సని తెలియజేసారు. తన ప్రణాళికకు సాదృశ్యంగా సొలోమోన్‌చే రాతి కట్టడమైన ఆ మందిరాన్ని దేవుడు కట్టించారని గ్రహించాలి. అది ఛాయ మాత్రమే నిజ స్వరూపము సంఘముద్వారా క్రీస్తులోనున్నదని గ్రహించుట అతి ప్రాముఖ్యం. కాబట్టి మనం మానవులేర్పరచిన ఎటువంటి ఆచార వ్యవహారాలను పాటించుచు దేవుని ఆరాధింపరాదు. ఆనాడు దేవుడు వారిని ఉపేక్షించాడంటే కారణం వారికి తన చిత్తమంతయు సంపూర్ణంగా బయల్పరచలేదని గ్రహించాలి. వారు వేసిన తప్పటడుగులే అవి అని దేవుడు వారిని క్షమించినట్లు మనం భావించాలి. ఉదాహరణగా మన పిల్లలు నడక మొదలిడినపుడు వేసిన తప్పటడుగులు ఆక్షణాన, ఆదినాన మనల్ని ఆనందింపజేస్తాయి. ఆ దినాన్ని ఆ క్షణాన్ని మనం గుర్తుంచుకొని ఘనపర్చము. తరువాత దినాల్లో ఆ పిల్లలే చక్కగా నడుస్తుంటారు. మనం దేవుని గూర్చి తెలుసుకొంటూ మన పిల్లల్ని కూడా ప్రభువులో నడపాలి. అదే దేవుని ఉద్ధేశ్యమై యున్నదని గ్రహించుట మనకుటుంబాలకెంతో మేలు. దేవుని కిష్టమైనవేవైన నిలిచే ఉంటాయి. వాటిని ఆయనే ఇష్టపడ్డారు కాబట్టి. సొలోమోను మందిరము దేవుని సంకల్పమే అయితే అది నేటికిని నిలిచి ఉండేది. దాన్ని దేవుడే కాపాడి ఉండేవారు. ఆయన కిష్టమైనది తనవాక్కు. కాబట్టి ఆకాశము భూమి గతించును గాని నా మాటలు (వాక్యము) నిలుచునని ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మన తండ్రియైన దేవుడు ప్రకటించారు. అందువలన ఆ మాటలే గొప్పవిగాని మరేవీ కావని తెల్సుకోవాలి. ప్రభువు చేసిన కార్యములను గూర్చి, బాప్తిస్మ తీసుకున్న దినం, సమయం, సంవత్సరం మొదలగునవేవీ బైబిలునందు దేవుడు వ్రాయించలేరు. యేసుక్రీస్తు శిలువను గూర్చి తేదీ, నెల వ్రాయించలేదు. మనకేవి అవుసరమో వాటిని మాత్రమే దేవుడు తన పరిశుద్ధ గ్రంథమందు వ్రాయించారు. అంతకు మించి ఎవరు ఎక్కువ చెప్పినా వారు దుష్టాత్మ పేరేపణకు లోబడినవారే. వెలుగుదూత వేషంలోనున్న సాతాను సంబంధులేనని తెలుసుకోవాలి. మరి వారెందుకు చాలా మందిని ఆకర్షిస్తున్నారు? వారి బోధల్ని ఎందుకు వింటుంటారు? వారినెందుకు దేవుడు చూసిచూడనట్లు ఉంటున్నాడని అనుమానం రావచ్చు. దేవుడు చెప్పినట్లు వారందరు గోధుమల మధ్య ఎదిగిన గురుగులని గ్రహించాలి. గురుగుల్ని పీకితే గోధుమలకు నష్టమొస్తుందేమోనని దేవుడు ఏరి వేయటం లేదని లేఖనాలు మనకి తెలియజేస్తున్నాయి.



## బ్రదర్ ఎ.జోషఫ్

ప్రభువునందు నా ప్రియ సహోదరీ సహోదరులారా! మీతో ఇంతవరకు పంచుకున్న ఈ వివరణంతయు లేఖనాలను బట్టి వ్రాసాను. మన ఆధ్యాత్మిక మేలుకోసం ఈ వివరణాంతయు వ్రాసాను. ముందుముందు మరిన్ని లేఖన వ్యతిరేక కార్యములను గూర్చి వివరిస్తాను. ప్రభువు సహాయం దయచేయునుగాక!

పైవివరణకు సంబంధించిన కొన్ని లేఖనాలను మరుసగా ఇక్కడ పొందుపరుస్తున్నాను. చదవండి......

**ఒకడు ఒక దినముకంటే మరియొక దినము విశేషమని యెంచుచున్నాడు..... దినమును లక్ష్యపెట్టువాడు ప్రభువును స్మరించి లక్ష్యపెట్టుచున్నాడు.(రోమా 14:5)**

ఈలేఖనంలో దినముకంటే ప్రభువును స్మరించుట వైపున్న లక్ష్యం ఘనంగా కనబడుతుంది

**మీరు దినములను మాసములను ఉత్సవకాలములను సంవత్సరములను ఆచరించుచున్నారు.మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.(గలతీ 4:10)**

ఈ లేఖనం దినములను పాటిస్తే క్రీస్తులో మనం వ్యర్ధమైపోతామని హెచ్చరిస్తుంది.

**మీరు నియమించిన మీ పారంపర్యాచారములవలన దేవుని వాక్యమును నిరర్ధకము చేయుదురు. (మార్కు 7:13)**

ఈ లేఖనం అనాదిగా వస్తున్న ఆచారాలను ఆచరిస్తే దేవుని వాక్యమే అర్థములేనిదవుతుందని మనకు గర్తుచేస్తుంది.

**కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవువాటికి ఛాయయే గాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది.( కొలస్సి 4:16,17)**

ఈ లేఖనం ఇంతవరకు ఈ వివరణలో వ్రాయబడినవన్నియు ఛాయ అనగా నీడ అంటుంది. నిజస్వరూపం క్రీస్తులో ఉందని తెలుపుతుంది.అందువల్ల మనము యేసుక్రీస్తు కంటే ఎవరినీ, వేటినీ గొప్పగా భావిస్తూ ఆరాధింపరాదని గ్రహించుకుందాం.

**బ్రదర్ ఎ.జోషఫ్** ఫౌండర్ & డైరెక్టర్
**గ్రేస్ హెల్ప్ లైన్ మిషన్**
క్రాంతినగర్, విశాఖపట్నం-26

పరిచర్యల సంపూర్ణ వివరాలు ఇకపై మరెందరో పురిగొల్పబడి ప్రభువుకొరకు కార్యాలు చేయునట్లు క్రైస్తవనాడులో వస్తాయి. వారికొరకు వారి సేవల కొరకు ప్రార్థించండి! చదివిబలపడండి!!

బదర్ ఎ.జోషఫ్ మరియు వారి సంఘం ప్రార్థనా సహకారాలే నాకొకకొత్త జీవితాన్నిచ్చాయి- లక్షణరావు (ఒకప్పుడు), జకర్యా(ఇప్పుడు)
రాబోవు క్రైస్తవనాడులలో... **అద్భుత సాక్ష్యం** మరణం నుండి జీవమునకు.....

RNI APTEL/2006/17980



# అప్పికా ఆధ్వర్యంలో రక్తదానం మరియు కూటమి

**ముఖ్యప్రసంగీకులు : బ్రదర్ ఎ. జోషఫ్, గ్రేస్ హెల్ప్‌లైన్ మిషన్ ఫౌండర్ & ప్రెసిడెంట్**


**నిర్వహాకులు : పాస్టర్ ఎ. రవిబాబు సెక్రటరీ అప్పికా**



పాస్టర్ ఎ.రవిబాబు

ప్రసంగిస్తున్న బ్రదర్ జోషఫ్

మల్కాపురం, విశాఖ మార్చి19 : మూడవ గురువారం ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ & ఇండిపెండెంట్ చర్చెస్ అసోసియేషన్ (అప్పికా) విశాఖ జిల్లా సమావేశం జరిగింది. ప్రతీనెల ఈ విధంగానే మూడవ గురువారం జరుపుతామని కార్యదర్శి పాస్టర్ అద్దెపల్లి రవిబాబు చెప్పారు. తమ అసోసియేషన్ ఇప్పటికే అనేక కార్యక్రమాలు దిగ్విజయంగా జరిపిందని చెప్పారు. రాబోవు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలతో ముందు కెళ్తున్నామని తెలిపారు అసోసియేషన్ కూడికతో పాటు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయుట మిగిలిన అసోసియేషన్ల వారికి ఆలోచన కలిగించాలి. కూడిన వారెందరో స్వచ్ఛందంగా రక్తదానమిచ్చారు. పరిసర నాయకులు, ప్రెస్ వారు ఆహ్వానించబడ్డారు. ఇటువంటి కార్యక్రమాలు జరుపుటకు ఎంతో ఓపిక, సమన్వయం కావాలి. అవి అప్పికా కార్యదర్శి అద్దేపల్లి రవిబాబులో పుష్కలంగా కన్పించాయి. రెండు కార్యక్రమాలను ఒకటి రక్తదానం, రెండు కాపర్ల సమావేశం ఒకేసారి జరిపించిన రవిబాబు ఎంతైనా అభినందనీయులే. క్రైస్తవపెద్దలైన వారెందరో ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమానికి నిండుతనం తెచ్చారు. విజయా చిత్రాంజన్ (గాజువాక), బిషప్ పుల్లి జక్యాస్ (విశాఖ) తదితరులు వేదికనలంకరించారు. వాక్యం చెప్పుటకు బ్రదర్ ఎ. జోషప్, గ్రేస్ హెల్ప్‌లైన్ మిషన్ ఫౌండర్ & ప్రెసిడెంట్‌ను ఆహ్వానించారు, ఆయన వాక్యం చెబుతూ ఇక్కడ అనేక మంది జ్ఞానులైన కాపర్లున్నారు. అటువంటి వారి మధ్య ఈ సమయం వాక్యం చెప్పుటకిచ్చిన దేవునికి కృతజ్ఞతలు అన్నారు. దేవునికి తెలియనివి ఏవిలేవని చెప్పారు.వివరుస్తూ....అనగా బైబిల్లో దినములు, వారాలు, సంవత్సరాలు, ఉదయ మధ్యాహ్న సాయంకాల సమయాలు మొదలగు సమస్త విషయాలు వ్రాయబడి ఉన్నాయని చెప్పారు. అవి బైబిలునందెక్కడ ఉన్నవో కూడా రిఫరెన్సులతో సహా చూపి వివరించారు. మధ్యలో ఆయన మాట్లాడుతూ..... ఎప్పుడో వ్రాయబడిన బైబిలును కాపీ కొట్టి, తమ పేర్లముందు రకరకాలు బిరుదులు తగిలించుకుంటున్నారని చెప్పారు. కాపీచేసిన వీరికి ఇవి అవుసరమా? అని ప్రశ్నించారు. దానికి కూడిన అత్యధిక మంది స్పందించి చప్పట్లతో అభినందించారు. ఆయన ఇంకా చెప్తూ క్రైస్తవులు దేవుని వాక్యాన్ని మాత్రమే ఘనపర్చాలి రోజుల్లో మంచిచెడులున్నాయని విభజిస్తూ జీవించరాదన్నారు. రోజుల్లో మంచివి, చెడ్డవి అని చెప్తూ ఇవేకాక ఇటువంటివనేక నమ్మకాలతో క్రైస్తవుల్లో కొందరు కనబడుతుంటారని ఇది ప్రభువు దృష్టిలో మంచిదికాదని హితవు పలికారు. బ్రదర్ ఎ.జోషఫ్ ఇంకా చెప్తూ భారతీయ జండాను గూర్చి వివరించారు. పింగళివెంకయ్య దాన్ని డిజైన్ చేసారని ఆయన తెలుగువాడగుట మనకు గర్వకారణమన్నారు. అనుకోనిరీతిన చెండా మధ్యలో తెలుపురంగు క్రైస్తవులకు చిహ్నంగా వెంకయ్య పెట్టిఉంటారన్నారు. అది దేవుని సంకల్పమేనన్నారు. పైన క్రిందనున్న కాషాయ, పచ్చరంగుల్ని మధ్యనున్న తెల్లరంగు కలిపి ఉంచుతుందన్నారు. ఆ విధంగా క్రైస్తవులు దేశంలో అందర్ని కలిపి ఉంచుటకు ప్రయత్నిస్తుంటారని చెప్పారు. తెలుపు రంగున్న జండాలు కలిగిన దేశాలు అభివృద్ధి లోఉంటాయన్నారు. మధ్యలో చక్రంలో 24 గీతలుంటాయని అవి ప్రకటన గ్రంధంలోనున్న ఇరువదినాలుగు పెద్దలుకి సాదృశ్యమని వివరించారు. క్రైస్తవులు మన దేశాభివృద్ధిలో పాలిబాగస్తులేనని వక్కాణించారు. మునుపటి దినాల్లో మిషనరీలు చేసిన సేవ మరవరానిదని చెప్పారు. వారు చేసిన సేవలే నేడు దేశం అభివృద్ధి పథాన నడుచుటకు ఒకింత కారణమయ్యాయని గుర్తుచేసారు. ఆలాగున ఆయన దేశాన్ని, జాతీయ పతాకాన్ని గూర్చి వివరిస్తూ కూడిన వారందరికి భారత దేశ జెండాలు పంపిణీ చేసారు. దేశం కోసం మనమంతా పాటుపడాలన్నారు. అందరినీ ఉత్తేజపరచారు. పాటలు పాటి అందరూ దేశగొప్పదనాన్ని చాటారు. క్రైస్తవ మీటింగుల్లోను, కూడికల్లోను ఇప్పటివరకు ఈ విధంగా జరగలేదని అందరు చెప్పుకుంటూ సంతోషించారు. బ్రదర్ జోషప్ భార్యా పిల్లలతో సహా పాల్గొని కూటమికి వన్నె తెచ్చారు. తదనంతరం చక్కని భోజన కార్యక్రమాన్ని "సమృద్ధిగా" ఏర్పాటుచేసారు. పాస్టరు మరియు "అప్పికా" కార్యదర్శి అద్దేపల్లి రవిబాబు మాట్లాడుతూ తమకు బ్రదర్ ఎ.జోషఫ్ లాంటివారిని పరిచయం చేసిన దేవునికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రభువు అవకాశమిస్తే.... రాబోవు రోజుల్లో 'అప్పికా' తరపున వికలాంగులకు వీల్‌చెయిర్స్‌ను సరఫరా చేస్తామన్నారు. ఆ విధంగానే సుమారు 20 మంది బీదలైన జంట లకు వివాహ కార్య క్రమాన్ని జరిపించాలను కుంటున్నామని చెప్పారు. ఇంటీరియర్ సేవకులకు సహాయం అందించాలని నిర్ణయించారు. వీటన్నిటి కోసం అందరు ప్రార్ధించా లని విన్నవించారు. అనేక కార్యక్రమాలు జరపాలన్న ఆశైతే ఉందికాని నిధులు కొరత వల్ల కొంచెం వెనకబడుతున్నామని చెప్పారు. అందరూ ఏక మనస్సుతో కూడి వస్తే జరగని కార్యం అంటూ ఉండదని చెప్పారు. కార్యక్రమం ఆద్యంతం ఒక క్రమంగా, మర్యాదగా ఘనంగా జరుగుటకు అవుసరమైన వాటిని సహృదయంతో ఏర్పాటు చేసిన బ్రదర్ ఎ.జోషఫ్, (గ్రేస్ హెల్ప్‌లైన్ మిషన్ ఫౌండర్ & డైరెక్టరు) కు ధన్యవాదాలు చెప్పారు. ఆయనను గూర్చి ఆయన కుటుంబం గూర్చి వచ్చిన సేవకులంతా ప్రార్ధించాలని ఎ.రవిబాబు చెప్పారు. వచ్చిన కాపర్లందరకు తమ సంస్థతరపున బ్రదర్ ఎ.జోషఫ్ ఎగ్జిక్యూటివ్ బ్యాగులిచ్చి సత్కరించారు. 'అప్పికా' తరపున పాస్టర్ ఎ. రవిబాబు ముందుముందు మరెన్నో కార్యక్రమాలు చెయ్యాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లి జక్యాస్‌ను సిటీ కో-ఆర్డినేటర్‌గా అప్పికాకు నియమించారు


హాజరైన కాపర్లు

కార్యక్రమం ముగుస్తుండగా బ్రదర్ జోసఫ్ దేవుని కార్యాలయందు తనకున్న ఆసక్తితో వ్రాసిన కరపత్రాలు పంచారు. ఆ కరపత్రాలు మూడురకాలు. ఒక్కొక్కటి ఒకొక పేరుతో ఉన్నవి. చదివితే వాటియందు బ్రదర్ ఎ.జోసఫ్ మనోభావాలు అవగతమవుతాయి. వాటికి ఆయన చేసిన వాయకరణాలే ఆలోచింపజేస్తాయనుటలో సందేహం లేదంటున్నారు. కరపత్ర రచనల పేర్లు వరుసగా....


**1.కృషింశిపోవుచున్నారా? 2. సహకారం సహకరించుటలేదా?**

**3. హలో!హలో!! ఆలోచన చేయండి.** బ్రదర్ ఎ.జోసఫ్ రానున్న కాలంలో ప్రభువుసేవలో బలంగా వాడబడాలని, మరెన్నో రచనలు చేయాలని ప్రార్ధించాలని కూడిన కాపర్లు అభిప్రాయపడ్డారు. అవుసరత ప్రతి క్రైస్తవ కుటుంబాలకు ఉందని ప్రార్ధిద్దాం!

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

## మరనాత వేసవి వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**



10 కోట్లమందికి పైగా ఉన్న తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది / ఆవశ్యకత ఎంతో ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్ధాలకు పైగా మరనాత వేదపాఠశాల యౌవనస్థులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.దైవదాసులు గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో నూతనంగా స్థాపించబడినది.

**నిర్వహించు కోర్సు** :1) Diploma in Biblical Studies (D.B.S)
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు) - 10 వ తరగతి పాసైనవారికి
:2) Bachelor of Theology (B.Th)
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు) - INTER పాసైనవారికి

**ఈ కోర్సుకు అర్హతలు** : రక్షణానుభవము,సేవార్ధమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు. స్త్రీలకు ప్రత్యేక వసతి.

**భోజనము, వసతి** : ఉచితం

వేద విద్య పూర్తిచేసిన పిదప ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.

వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్ధమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.



**ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2008**

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. సిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530013. సెల్ : 9949590555

## ADMISSIONS OPEN

# NEW HORIZON PUBLIC SCHOOL

(ENGLISH MEDIUM)

**L.K.G. TO X th**

SANJEEV COLONY, VIKAS NAGAR, B.C. ROAD, GAJUWAKA, VISAKHA - 26

A SCHOOL OF REPUTE WITH GOOD DISCIPLINE, PROMOTING MORAL AND OVER ALL DEVELOPMENT OF THE CHILD

CONTACT : **Smt. VIJAYA CHITRANJAN**

TEL: 0891-2516904, 9883380547

**WANTED** Efficient speaking English TEACHERS for all Subjects



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*